NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, శనివారం 28-09-2024 సంపుటి : 15 సంచిక : 94, పేజీలు 12 వెల : 4/-




3 లో..

## మహారాష్ట్ర ప్రభుత్వంతో మేఘా ఒప్పందం




3 లో..

## కేంద్రం అప్పుల వేట



# ప్రవాసి ప్రజావాణి ప్రత్యేక కౌంటర్ ప్రారంభించిన పొన్నం

- మొదటి అభ్యర్థన స్వీకరించిన మంత్రి పొన్నం
- గల్ఫ్ బాధితుల కోసమే : మంత్రి ప్రభాకర్

తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గల్ఫ్ బాధితుల కోసం ప్రవాసి ప్రజావాణి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ప్రజావాణి కార్యక్రమం మాదిరిగానే ఈ కార్యక్రమం ప్రతి బుధ, శుక్రవారాలు ప్రభుత్వం నిర్వహించనుంది. గల్ఫ్ బాధితులు తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రవాసి ప్రజావాణి వేదికగా ఉంటుంది.

వార్త 2లో



# కొండా లక్ష్మణ్ బాపూజీకి రేవంత్ నివాళి..

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని స్మరించుకున్నారు.

తెలంగాణ కోసం తపించిన బాపూజీ అడుగుజాడల్లో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, ఆయన సేవలు నిరంతరం గుర్తుండాలన్న లక్ష్యంతోనే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు రేవంత్. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వివేక్, మైనంపల్లి రోహిత్, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## హైడ్రా పేరుతో ప్రభుత్వం

# హైడ్రామా.. ఈటల

అల్వాల్: నీలగిరి వార్త ప్రతినిధి



హైడ్రా పై అల్వాల్ లో బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వ పనితీరు తెలుసుకోవడానికి ఆరేళ్ల సమయం పడితే రేవంత్ రెడ్డి పాలన తెలుసుకోవడానికి కేవలం ఆరు నెలల్లోనే తెలిసిపోయిందన్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం హైడ్రామా చేస్తుందన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా లక్షల కోట్లు పెట్టి మూసీ సుందరీకరణ చేస్తానంటూ, స్థానికుల గూడు చెదరగొట్టే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. అల్వాల్ జొన్న బండలో ఏడు దశాబ్ద కాలాల నుండి, ఉన్న వడ్డెర వర్గానికి చెందిన వారికి నోటీసులు ఇచ్చి ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తుందని, ఈ నోటీసులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, తాను అండగా ఉంటానని అక్కడ ఉన్న వారికి హామీ ఇచ్చారు. శని, ఆదివారాలు, సెలవు దినాలు చూసుకుని నిజాం సర్కార్ కంటే దుర్మార్గంగా కూల్చివేతలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల కోసమే ఉంటది, ఇందిరమ్మ ఇల్లు కట్టించామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ, పేదలు కట్టుకున్న ఇళ్లకు ఎమ్మార్వో లతో నోటీసులు ఇప్పించడం బాధాకరమని ఈటల రాజేందర్ తెలిపారు.



# ఉప ముఖ్యమంత్రి భట్టి ఇంటికే కన్నం

- విదేశీ పర్యటనలో ఉన్న భట్టి
- ఇంటి తాళాలు పగులకొట్టి దోపిడీ
- బంగారం,వెండి,నగదు ఎత్తుకెళ్లిన చోరులు
- పశ్చిమ బెంగాల్‌లో చిక్కిన దొంగలు
- నిందితుల నుంచి వెండి, బంగారం, నగదు స్వాధీనం
- హైదరాబాద్‌కు నిందితులను తీసుకువస్తున్న పోలీసులు

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో దొంగతనం కలకలం రేపింది. ఇటీవల భట్టి విదేశీ పర్యటనలో ఉన్న క్రమంలో దొంగలు ఆయన ఇంటికి కన్నం వేశారు. తాళం పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు చోరీ చేశారు. దీనిపై భట్టి కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు చోరీ చేసిన దొంగలను పశ్చిమ బెంగాల్ లో అరెస్ట్ చేశారు.గత రాత్రి పశ్చిమ బెంగాల్ లోని ఖరగ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో ఏడో నంబర్ ప్లాట్‌ఫాంపై జీఆర్పీ పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా.. తాము దొంగలమని ఒప్పుకున్నారు. నిందితులు బిహార్‌కు చెందిన రోషన్‌కుమార్ మండల్, ఉదయ్‌కుమార్ ఠాకూర్‌గా పోలీసులు గుర్తించారు.వారిని అదుపులోకి తీసుకొని విచారించగా.. తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో దొంగతనం చేసినట్లు తెలిపారని ఖరగ్‌పూర్ జీఆర్పీ ఎస్పీ దేబశ్రీ సన్యాల్ వెల్లడించారు. వారి వద్ద 2.2 లక్షల రూపాయల నగదు, 100 గ్రాముల బంగారు నాణెం, కొంత విదేశీ కరెన్సీ నోట్లు, పెద్ద మొత్తంలో బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు స్వాధీనం చేసుకున్నామని బెంగాల్ పోలీసులు తెలిపారు. ఈ విషయంపై తెలంగాణ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు.



# ఆ హామీ నెరవేర్చే వరకు రేవంత్ రెడ్డిని నిద్రపోనీయను : హరీశ్ రావు

నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. రూ.2 లక్షల రుణమాఫీతోపాటు రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. ధర్నాలో మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ జరిగే వరకు నేను నిద్రపోను, రేవంత్ రెడ్డిని నిద్రపోనీయను అన్నారు.రైతుబంధు కేసీఆర్ హయంలో నాట్లకు రైతుబంధు అందిస్తే, ఈ ప్రభుత్వం పంట కోతకు వచ్చినా రైతుబంధు ఇవ్వలేదని మాజీ మంత్రి విమర్శించారు.

వార్త 2లో

## ఢిల్లీలో వాయు నాణ్యత..

# సుప్రీంకోర్టు సీరియస్

హైదరాబాద్ :నీలగిరి వార్త ప్రతినిధి



దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత సరిగా లేని అంశంపై ఇవాళ సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. వాయు నాణ్యతను పర్యవేక్షించడానికి, కాలుష్యాన్ని నియంత్రించడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాయు నాణ్యత నిర్వహణ కమీషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, ఏజీ మాసిలతో కూడిన ధర్మా ఓసనం ఈ తీర్పును ఇచ్చింది. గాలిలోనే మొత్తం కలుషితం ఉన్నదని, ఎన్సీఆర్ రాష్ట్రాలకు చెప్పినట్లు ఎయిర్ క్వాలిటీ ప్యానెల్ పనిచేయడం లేదని జస్టిస్ ఓకా తెలిపారు. కమిటీలు ఏర్పాటు చేసి ఒక్క చర్య కూడా తీసుకోవడం లేదన్నారు. సీఏక్యూఎం పూర్తిగా పనిచేయలేదని చెప్పడం లేదని, కానీ అనుకున్న రీతిలో ఆ ప్యానెల్ పర్ఫార్మ్ చేయలేదని జస్టిస్ ఓకా వెల్లడించారు. శీతాకాల సమయంలో ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో తీవ్ర వాయు కాలుష్యం నమోదు అయ్యే విషయం తెలిసిందే. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల హర్యానా, పంజాబ్ రాష్ట్రాల నుంచి భారీ స్థాయిలో వాయు కాలుష్యం జరుగుతున్నది. మీరు తీసుకున్న చర్యల వల్ల కాలుష్యం తగ్గిందాఅని సీఏక్యూఎం చైర్మెన్ రాజేశ్ వర్మను సుప్రీంకోర్టు అడిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్‌కు రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళం

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళాన్ని అం దజేసింది. రూ.20 కోట్ల చెక్కును సీఎంఆర్‌ఎఫ్‌కు అందజే శారు. శుక్రవారం ఉదయం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి ఎం ఎస్ ప్రసాద్, బోర్డు సభ్యులతో పాటు తెలంగాణ , ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రాల రిలయన్స్ గ్రూప్ మెంటార్ పి వి ఎల్ మాధవరావులు జూబ్లీహిల్స్‌లోని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎంను కలిసి ఆయనకు రూ.20 కోట్ల చెక్కును అందజేశారు.



# మూసీ సర్వేను అడ్డుకున్న స్థానికులు.. తీవ్ర ఉద్రిక్తత

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

మూసీ ప్రక్షాళనలో భాగంగా పరిపరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు సర్వేను వేగవంతం చేశారు. బఫర్ జోన్, మూసీ రివర్ బెడ్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను గుర్తించి మార్కింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చైతన్య పురి వినాయక్ నగర్ లో మూసీ సర్వే కు వచ్చిన అధికారులను స్థానికులు అడ్డగించారు.



# ప్రవాసి ప్రజావాణి ప్రత్యేక కౌంటర్ ప్రారంభించిన పొన్నం

### మొదటి అభ్యర్థన స్వీకరించిన మంత్రి పొన్నం

### గల్ఫ్ బాధితుల కోసమే : మంత్రి ప్రభాకర్

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గల్ఫ్ బాధితుల కోసం ప్రవాసి ప్రజావాణి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ప్రజావాణి కార్యక్రమం మాదిరిగానే ఈ కార్యక్రమం ప్రతి బుధ, శుక్రవారాలు ప్రభుత్వం నిర్వహించనుంది. గల్ఫ్ బాధితులు తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రవాసి ప్రజావాణి వేదికగా ఉంటుంది.

**మొదటి అభ్యర్థన స్వీకరించిన మంత్రి పొన్నం**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ప్రవాసి ప్రజావాణి మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు పడుతున్నాషేక్ హుస్సేన్ కుటుంబం నుండి మొదటి అభ్యర్థనను మంత్రి పొన్నం ప్రభాకర్ స్వీకరించారు. సమస్యల వినతి కోసం గల్ఫ్ కార్మికులు భారీగా పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి తెలంగాణ వ్యాప్తంగా గల్ఫ్ కార్మికులు సమస్యలపై పెద్ద ఎత్తున తరలి వచ్చి ఫిర్యాదు ఇచ్చారు.

**గల్ఫ్ బాధితులను ఆదుకోవడానికే : మంత్రి**

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో చెప్పినట్టు నాలుగు అంశాల పై నిర్ణయం తీసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రం నుండి గల్ఫ్ దేశాలకు పెద్ద ఎత్తున ఉపాధి నిమిత్తం వెళ్ళారని తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. గల్ఫ్ ప్రమాదంలో చనిపోయిన వారికి 5 లక్షల ఎక్స్ గ్రేషియ ఇవ్వడానికి ఇప్పటికే జీవో జారీ చేసుకున్నామని చెప్పారు. గల్ఫ్ కార్మికుల కుటుంబాల పిల్లల చదువులకు ఇబ్బందులు లేకుండా గురుకులాల్లో సీట్లు కల్పిస్తున్నామని తెలిపారు. గల్ఫ్ కార్మికుల కోసం ఉత్తర తెలంగాణ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలతో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# జగన్ తిరుమల రాకుండా అడ్డుకోలేరు

### డిక్లరేషన్ కోరే హక్కు టిటిడికి లేదు


### గతంలో లేని డిక్లరేషన్ ఇప్పుడే ఎందుకు

### జగన్ డిక్లరేషన్ ఇవ్వాల్సిన అవసరం లేదు

### టిటిడి మాజీ చైర్మన్ భూమన మండిపాటు

తిరుపతి, నీలగిరి వార్త ప్రతినిధి

జగన్‌ను అడ్డుకునే హక్కు ఎవరికీ లేదని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. డిక్లరేషన్ అడిగితే ఈ ప్రభుత్వ పతనం ఖాయమనిహెచ్చరించారు. జగన్ డిక్లరేషన్ ఇవ్వకపోతే దర్శనానికి అనుమతి లేదనే హక్కు టీటీడీకి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా శ్రీవారిని దర్శించుకోవచ్చని సనాతన ధర్మం చెబుతోందని తెలిపారు. అలాంటిది ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పట్టు వస్త్రాలు సమర్పించిన జగన్‌ను డిక్లరేషన్ అడగడం దారుణమని విమర్శించారు. జగన్ డిక్లరేషన్‌పై ఇంత రాద్ధాంతం జరిగినా చంద్రబాబు మాట్లాడటం లేదని భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. డిక్లరేషన్ వెనుక రాజకీయ కుట్ర ఉందని తెలిపారు. ప్రభుత్వం ఎంత నిర్బంధిస్తే అంత పైకి లేస్తామని హెచ్చరిం చారు. చంద్రబాబు పాశవిక విధానాలను వ్యతిరేకిస్తూనే ఉంటామని భూమన తెలిపారు. చంద్రబాబు వెయ్యి నాలుకల ధోరణిని ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. వైఎస్ జగన్ తిరుమల పర్యటన ఆసక్తి రేపుతోన్న వేళ.. టీటీడీ మాజీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసలు వైఎస్ జగన్ ను డిక్లరేషన్ అడిగే హక్కు టీటీడీకి లేదన్నారు. ఐదుసార్లు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన



వ్యక్తిని ఎలా అడిగుతారు డిక్లరేషన్ అని నిలదీశారు.. టీటీడీ డిక్లరేషన్ అడిగితే ఈ ప్రభుత్వం పతనం ప్రారంభం అయినట్లే అవుతుందన్నారు.. ఇక, సోనియా గాంధీ డిక్లరేషన్ పెట్టలేదు.. దానికి సాక్షం నేనే అన్నారు.. తిరుమలకు నడిచివెళ్లే అడిగే అధికారం కూడా టీటీడీకి లేదన్నారు.. కానీ, వైఎస్ జగన్ కాలినడకన తిరుమల వెళ్తారని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు.. ఒక భక్తుడిగా వెంకన్న క్షేత్రానికి జగన్ వస్తున్నారు.. దర్శినానికి వస్తుంటే అడుగు అడుగునా ఆటంకం సృష్టిస్తున్నారు.. చంద్రబాబు చెప్పినట్లు పోలీసులు మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులను హౌస్ అరెస్ట్ చేశారు.. నగర వైసీపీ నేతలను, కార్యకర్తలు బెదిరిస్తున్నారు.. భయభ్రాంతులకు గురి చేస్తూ నోటీసులు ఇచ్చారు.. అసలు జగన్ అంటే ఎందుకు చంద్రబాబుకు భయం అని ప్రశ్నించారు.. భగవంతుని పట్ల అంతంతమాత్రమే నమ్మకం ఉన్న సూడో మనుషులు.. జగన్ డిక్లరేషన్ ఇవ్వాలని చేబుతున్నారని భూమన దుయ్యబట్టారు.. హిందూ ధర్మానికి విరుద్ధంగా కూటమి నేతలు వ్యవహరిస్తున్నారు. ఐదు సార్లు సీఎం హోదాలో స్వామివారికి పట్టు వస్త్రాలు జగన్ సమర్పించారని గుర్తుచేశారు.. లడ్డూ ఘటనలో డిఫెన్స్‌లో పడిపోయి ఇలాంటి పనులు చేస్తున్నారని మండిపడ్డారు.. పూజలు కూడా చేయకుండా ఇంటిలోనే ఉండాలని వైసీపీ నేతలను అడ్డుకుంటున్నారు. వైసీపీ నేతలు పూజలు కూడా చేయకూడదా? ఎందుకు మీకు అంతా భయం..? అని నిలదీశారు.. 40 శాతం ఓట్లు సాధించిన జగన్ వెంటా ఎవరు లేరని చెప్పడానికి కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు.. అది జరగని పని.. వ్యక్తిగత రాజకీయాల్లోకి దేవుడిని తీసుకుని రాకండి. చంద్రబాబు ఒకటి చేబితే.. పవన్ కల్యాణ్ మరొకటి చెబుతాడు.. హైందవ ధర్మాన్ని పవన్ ఒక్కడే కాపాడేవాడిలా మాట్లాడుతున్నాడు అంటూ ఎద్దేవా చేశారు..వైఎస్ జగన్ తిరుమల వస్తుంటే ఇప్పుడు పవన్ కల్యాణ్ సన్నాయి నొక్కులు నోక్కుతున్నాడు.. మేమే హిందువులు అన్నట్లుగా బీజేపీ నేతలు మాట్లాడుతు న్నారని భూమన అన్నారు. సనాతన ధర్మం పై మాకు విశ్వాసం ఉంది? చంద్రబాబు స్వయంగా జగన్ రావాలని ఆహ్వానం పంపాలి. జగన్ ను అడ్డుకుంటే సనాతన ధర్మాన్ని వ్యతిరేకించినట్లే.. దీని వెనుక రాజకీయ కుట్ర ఉందన్నారు.. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన జగన్ స్వామివారిని దర్శనం చేసుకునే వెళ్తారని స్పష్టం చేశారు.. చంద్రబాబు సైలెంట్ గా ఉండి మిత్ర పక్షాలను, పోలీసులను రెచ్చగొడుతున్నారు. నిన్నటి వరకు లడ్డూతో డైవర్షన్ పాలిటిక్స్ చేశారు.. లడ్డూలో పస తగ్గడంతో ఇప్పుడు డిక్లరేషన్ అంటూ మొదలెట్టారు అంటూ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు..

# ఆ హామీ నెరవేర్చే వరకు రేవంత్ రెడ్డిని నిద్రపోనీయను : హరీశ్ రావు

నంగునూరు నీలగిరి వార్త ప్రతినిధి

మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. రూ.2 లక్షల రుణమాఫీతోపాటు రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. ధర్నాలో మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ జరిగే వరకు నేను నిద్రపోను, రేవంత్ రెడ్డిని నిద్రపోనీయను అన్నారు.రైతుబంధు కేసీఆర్ హయంలో నాట్లకు రైతుబంధు అందిస్తే, ఈ ప్రభుత్వం పంట కోతకు వచ్చినా రైతుబంధు ఇవ్వలేదని మాజీ మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు దొంగరాత్రి కరెంట్ ఇస్తుందని, కానీ కేసీఆర్ కడుపు నిండా 24 గంటల కరెంట్ ఇచ్చిండని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు వచ్చిన 24 గంటల కరెంటు.. ఇప్పుడెందుకు వస్తలేదని ఆయన ప్రశ్నించారు. కరోనా సమయంలోనూ రైతు బంధుకు సమయం ఇచ్చినమన్నారు.రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయని, ఈ వానాకాలం ఆయన చెప్పిన రూ.7,500 లేవని, గతంలో ఇచ్చిన రూ.5 వేలు లేవని మండిపడ్డారు. రైతు బంధు ఇవ్వకుండా రైతులను అప్పులపాలు చేస్తున్నారని విమర్శించారు. కుంటిసాకులు, అబద్ధాలతో కాలం గడుపుతున్నారని అన్నారు. కేసీఆర్ 11 సార్లు సమయానికి రైతు బంధు ఇచ్చిండని, వడ్లు కొంటే మూడు రోజుల్లో పైసలు వేసిండని చెప్పారు.కేసీఆర్ రైతు విలువ, రైతు భూమి విలువ పెంచిండని, కానీ కాంగ్రెస్ వచ్చినంక రైతు విలువ తగ్గిందని, భూమి విలువ తగ్గిందని హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం కూలిపోయిందంటున్న రేవంత్ రెడ్డి వచ్చి రంగనాయకసాగర్, మాల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ చూడాలని సూచించారు. కాళేశ్వరంలో వంద బాగాలు ఉంటాయని, అందులోని ఒక్క భాగంలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం పోయిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.కేసీఆర్ వచ్చి కాళేశ్వరం కట్టినంక రైతులు రెండు పంటలు పండిస్తున్నరని చెప్పారు. రెండు లక్షల మాఫీ, వడ్లకు బోనస్ అన్నారని, వచ్చిందా అని మాజీ మంత్రి ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు అన్ని పంటలకు బోనస్ అని, ఇప్పుడు సన్నాలు అంటున్నారని మండిపడ్డారు.

# తిరుమలలో సంప్రదాయాలు పాటించాల్సిందే

### హైందవేతరులు డిక్లరేషన్ సమర్పించాల్సిందే

### గత ఐదేళ్లో కొండపై ఎన్నో పాప కార్యాలు నడిచాయి

### సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి

తిరుపతి,నీలగిరి వార్త ప్రతినిధి

తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే ఎవరైనా సంప్రదాయాలు పాటించాలని సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ అన్నారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ ఏనాడైనా ఆయన సతీమణిని శ్రీవారి దర్శనానికి తీసుకొచ్చారా? మన ఇంట్లో పూజ చేస్తేనే పక్కన భార్య ఉండేట్లు చూసుకుంటాం. హిందువుల మనోభావాలు, విశ్వాసాలను ఆయన ఏనాడూ గౌరవించలేదని అన్నారు. గతం గతః.. ఇప్పుడు డిక్లరేషన్ ఇవ్వడం ద్వారా ముందుకు సాగాలన్నారు. హిందుత్వానికి కష్టమొచ్చింది.. అందరం ఒక్కటై కాపాడు కోవాలి. తిరుమల క్షేత్ర ప్రాశస్త్యాన్ని వైకాపా ప్రభుత్వం ఎప్పుడూ కాపాడలేదు. గత ఐదేళ్లలో ఎన్నో పాపాలు జరిగాయి.. ప్రక్షాళన జరగాల్సిందే. ఏనాడైనా డిక్లరేషన్‌పై జగన్ సంతకం చేశారా? ఆలయాలు, పూజారులపై దాడులు జరిగినా ఏనాడూ స్పందించలేదు. ఐదేళ్లలో అనేక అఘాయిత్యాలు జరిగాయి. భయానక వాతావరణం సృష్టించారు. ఇలాంటి వాళ్లు తిరుమల క్షేత్రానికి వస్తున్నారంటే జాగ్రత్తగా ఉండాల్సిందే. సనాతన పరిరక్షణ బోర్డు ఏర్పాటు కావాలి. దీనికి రాజకీయ పక్షాలన్నీ సహకరించాలి. జగన్, వైకాపాపై మాకు వ్యక్తిగత ద్వేషం లేదు. ఆలయాల సంప్రదాయాలను గౌరవించకపోవడాన్ని తప్పు పడుతున్నాం. డిక్లరేషన్ ఇచ్చేందుకు అభ్యంతరమేంటని ప్రశ్నించారు. తిరుమల పర్యటనలో కోడికత్తి నాటకాలాడతారని అనుమానాలున్నాయి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నిస్తారనే అనుమానం కలుగుతోంది. గత ఐదేళ్లలో తిరుమలను వ్యాపార కేంద్రంగా మార్చారు. తమ కుటుంబ సభ్యులను పాలకమండలిలో నియమించుకుని అక్రమాలు చేశారు. తిరుమలను శాంతియాగం, ప్రోక్షణతో పవిత్రం చేశారు. జగన్ పర్యటనతో మళ్లీ అపవిత్రమవుతుంది. ఇక్కడికి వచ్చి మరింత క్షోభకు గురిచేయవద్ద అని శ్రీనివాసానంద సరస్వతి వ్యాఖ్యానించారు. ఇకపోతే టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై స్వామిజీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ డిక్లరేషన్ ఇవ్వకపోతే దర్శనానికి అనుమతి లేదని చెప్పే హక్కు లేదని భూమన చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. డిక్లరేషన్ ఇవ్వకపోతే అలిపిరి వద్ద జగన్‌ను అడ్డుకుంటామని హెచ్చరించారు. తిరుపతిలో సేవ్ తిరుమల.. సేవ్ టీటీడీ సమావేశం శుక్రవారం నాడు జరిగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ పరిరక్షణ బోర్డుకు స్వామిజీలు డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో తిరుమల పవిత్రతను కాపాడలేదని విమర్శించారు. తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే ఎవరైనా సంప్రదాయాలు పాటించాలని సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ అన్నారు. జగన్ ఏనాడైనా ఆయన సతీమణిని శ్రీవారి దర్శనానికి తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. మన ఇంట్లో పూజ చేస్తేనే పక్కన భార్య ఉండేట్లు చూసుకుంటామని అన్నారు. హిందువుల మనోభావాలు, విశ్వాసాలను జగన్ ఏనాడూ గౌరవించలేదని విమర్శించారు.

# లడ్డూ కల్తీలో బాధ్యులు మూల్యం చెల్లించుకోవాల్సిందే

### హిందూమతాన్ని కించపర్చడం సెక్యులరిజమా

### ఎక్స్ వేదికగా నటి ఖుష్బూ పోస్ట్

చెన్నై, నీలగిరి వార్త ప్రతినిధి

దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోన్న లడ్డూ వివాదంపై నటి ఖుష్బూ స్పందించారు. ఎక్స్ వేదికగా ఆమె పోస్ట్ పెట్టారు. బాధ్యులు కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సిందే నన్నారు. 'తిరుమల లడ్డూ గురించి చాలామంది మాట్లాడుకుంటున్నారు. హిందూ మతాన్ని లక్ష్యంగా చేసుకున్నప్పుడు మనల్ని సైలెంట్‌గా ఉండమంటే ఎలా? ఇతర మతాల విషయంలోనూ ఇలానే వ్యవహరిస్తారా? అలాంటి ఆలోచన చేయాలంటేనే చాలామందికి వెన్నులో వణుకు పుడుతుంది. లౌకికవాదం అంటే ప్రతీ మతాన్ని గౌరవించడం. అంతేగానీ పక్షపాతంతో వ్యవహరించొద్దు. నేను హిందూ మతంలో పుట్టకపోయినా.. ఈ మతానికి చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకున్నాను. నాకు అన్ని మతాలు సమానమే. హిందూ మతాన్ని అవమానించొద్దు.. చులకనగా మాట్లాడొద్దు. దాన్ని అగౌరవపరిస్తే సహించొద్దు. తిరుమల లడ్డూలు కల్తీ చేయడమంటే కోట్లాది మంది ప్రజల మనోభావాలు, విశ్వాసాలు దెబ్బతీయడమే. బాధ్యులు కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సిందే. వేంకటేశ్వరస్వామి చూస్తున్నాడు' అని ఖుష్బూ తన



పోస్ట్‌లో పేర్కొన్నారు. తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది.

# ఉద్రిక్తంగా మూసీ ప్రక్షాళన

### సర్వేను అడ్డుకున్న నిర్వాసితులు

### పెట్రోల్ పోసుకుని యువకుడి ఆత్మహత్యాయత్నం

### ఏళ్లుగా ఇక్కడే స్థలాలు కొనుక్కుని ఉంటున్నామని వెల్లడి

### రజాఏందర నగర్ వద్ద రోడ్డెక్కి ధర్నాకు దిగడంతో ట్రాఫిక్ జామ్

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

గ్రేటర్ హైదరాబాద్‌లో ఆపరేషన్ మూసీ ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ గర్భంతోపాటు పరివాహక ప్రాంతంలో కట్టుకున్న ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, ఇతర నిర్మాణాలను తొలగించి వారికి ప్రత్యామ్నాయం చూపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీంతో మహానగరంలో ఎక్కడ చూసినా మూసీ ప్రక్షాళన అంశం హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఏళ్ల తరబడి నివాసముంటున్న తమను నివాసాల నుంచి వెళ్లగొడుతుండడంతో నిర్వాసితులు ఆందోళనకు గురవుతున్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా పరిపరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు సర్వేను వేగవంతం చేశారు. బఫర్ జోన్,మూసీ రివర్ బెడ్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను గుర్తించి మార్కింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో చైతన్యపురి వినాయక్‌లో మూసీ సర్వేకు వచ్చిన అధికారులను స్థానికులు అడ్డగించారు. మా ఇండ్లు కూల్చొద్దు.మాకు అన్ని రకాల రిజిస్ట్రేషన్ ఉన్నాయి. కరెంట్, వాటర్ సప్లయ్ ఉన్నాయి.ఇప్పుడు ఎందుకు వచ్చారు అంటూ అధికారులను స్థానికులు, కార్పొరేటర్లు నిలదీశారు. ఓ యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు రాజేంద్రనగర్ తహసీల్దార్ సిబ్బందిని, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్ అధికారులను సర్వే వద్దు వెళ్లి పోండంటూ మహిళలు అడ్డుకున్నారు. లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో రింగ్ రోడ్డుకు అడ్డంగా కూర్చుని డిఫెన్స్ కాలనీ వాసులు నిరసనకు దిగారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయ్యింది. తమకు అన్యాయం చేస్తున్నారని స్థానికులు నినాదాలు చేశారు. మూసీనది లోపల, బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు మొదటి విడతలో నదీ గర్భంలోపల కట్టుకున్న ఇళ్లు, నిర్మాణాలను తొలగించేందుకు రెవెన్యూ, మూసీ అధికారులు ముందుకుసాగుతున్నారు. గురువారం లంగర్‌హౌజ్‌లోని ఆశ్రంనగర్, గోల్కొండ, ఇబ్రహీంబాగ్, కిషన్‌బాగ్, శంకర్‌నగర్, మూసారాంబాగ్, చాదర్‌ఘాట్, చైతన్యపురి, తదితర ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ మేరకు నిర్వాసితుల నుంచి ఆధార్‌కార్డు, కరెంట్ బిల్లు, నల్లా బిల్లులను సేకరించారు. ఇదే సమయంలో ప్రతి ఇంటిగోడకు ఆర్‌బీ-ఎక్స్ అంటే రివర్‌బెడ్‌లో ఇల్లు ఉందని సూచిస్తూ ముద్రవేశారు. నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయిస్తామని భరోసా కల్పించాలని సూచించింది. కాగా, గతంలో చేపట్టిన సర్వే ప్రకారం.. మూసీ పరివాహకం 55 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 12,184పైగా అక్రమ కట్టడాలున్నట్లు రెవెన్యూ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగ అధికారులు తేల్చారు. నదీగర్భంలో 1,595 నిర్మాణాలను గుర్తించారు. ఇందులో 288 భారీ నిర్మాణాలు ఉన్నట్లు తేల్చారు. అలాగే నది సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల వరకు ఉన్న నిర్మాణాలను బఫర్‌జోన్ కింద గుర్తించారు. ఇందులో మొత్తం 7,851 అక్రమ నిర్మాణాలు, 1,032 భారీ నిర్మాణాలున్నట్లు గుర్తించారు. ఇదిలా ఉండగా, ఎఫ్‌టీఎల్ పరిధిలో 3,004 అక్రమ కట్టడాలున్నట్లు తేల్చారు. నదీగర్భంలో ఇళ్లు కట్టుకున్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తున్న మాదిరిగానే.. బఫర్‌జోన్‌లోని ప్రభుత్వ స్థలంలో ఉన్న నిర్వాసితులకు కూడా రెండు పడకల ఇంటిని ఇవ్వనున్నారు. బఫర్‌జోన్‌లోని ప్రైవేట్ స్థలాల్లో చేపట్టిన భారీ నిర్మాణాలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లకు మాత్రం 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారంతోపాటు ఇంటి వ్యయాన్ని చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.ప్రధానంగా చెరువుల బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో కొనుగోలు చేసిన వారు హైరానా పడుతున్నారు. ఇదిలా ఉండగా, నదీ సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల బఫర్‌జోన్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో ఇళ్లు, భారీ నిర్మాణాలు చేపట్టిన వారు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా రూ. లక్షలు, కోట్లు వెచ్చించి అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేసిన ఉద్యోగులు, ఇతరులు ఆందోళన చెందుతున్నారు. ఏ సమయంలో తమను ఇక్కడి నుంచి పంపిస్తారోనని టెన్షన్‌కు లోనవుతున్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా గండిపేట మండలంలో అధికారుల బృందం సర్వే చేపట్టింది.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఖనిజ సంపద ప్రజలదే!



కొన్ని రాష్ట్రాలలో అపారమైన ఖనిజ సంపద వుంది. అయినప్పటికీ ఆ ప్రాంతంలోని సామాన్య ప్రజలు కడు పేదరికంలో జీవిస్తున్నారు. ఖనిజ సంపద నుంచి వచ్చే ఆదాయం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు, దేశ విదేశాల్లో వున్న పెద్ద కంపెనీలకు చేరుతున్నది. ఒరిస్సాలో ఇనుప ఖనిజాలు ఉన్నాయి. చత్తీస్‌గఢ్‌లో బాక్సైట్ నిక్షేపాలు ఉన్నాయి. కేరళలో థోరియం లభిస్తుంది. ఈ ఖనిజాలను ముడి పదార్థాలుగా జపాన్, చైనా లాంటి దేశాలు ఉపయోగించి తమ సంపదను పెంచుకుంటున్నాయి. ఆంధ్ర లోని గ్యాస్, చమురు నిక్షేపాలు రిలయన్స్ లాంటి కంపెనీలకు లాభాలను ఇస్తున్నాయి. ఈ ఖనిజ సంపద ఉన్నందు వలన స్థానిక ప్రజలకు ఉపయోగం ఏమీ లేకపోగా ఈ ఖనిజాలను వెలికి తీసినందువలన అనేక దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ వత్తాసు వున్న బడా కంపెనీలు, దళారీలు ప్రజల కళ్ళలో దుమ్ము కొట్టి లాభాలు గుంజుకుంటున్నారు. ప్రజలకు కనీస వైద్య సదుపాయాలు అందుబాటులో లేవు. చదువు ఖరీదైంది. నిరుద్యోగం ఎక్కువవటం వలన యువత దారి తప్పుతున్నారు. పైగా ఖనిజ సంపదను కాపాడుతున్న ఆదివాసీలపై దాడుల ఉధృతి మరింత పెరుగుతోంది. పేదరికంలో ఉన్న ఆ రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రంలో ఉన్న ఖనిజ సంపదపై పన్ను విధించడానికి హక్కు లేదన్నారు. అందుకనువైన చట్టాలను చేసుకుంటున్నారు. రాజ్యాంగం లోని ఫెడరల్ స్ఫూర్తిని పక్కన పెట్టారు. రాష్ట్రాలపై పెత్తనం చేస్తూ ఆర్థిక వనరులన్నీ కేంద్ర ప్రభుత్వం చేతిలోకి తీసుకొని బడా కంపెనీలకు ఊడిగం చేస్తూ ప్రజలను పేదరికంలోనే వుంచుతున్నారు. అదేమన్న వారిని నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్నారు. పాలక వర్గాలకు అనుకూలమైన చట్టాలను చేసుకుంటున్నారు.

### పాలక వర్గ అనుకూల చట్టాలు

1) రాజ్యాంగంలోని 246 ఆర్టికల్‌ను ఉపయోగించి 1957లో మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్‌మెంట్ (ఎం.ఎం.డి.ఆర్) చట్టాన్ని చేశారు. ఈ చట్టం కింద సెక్షన్9 ద్వారా సంక్రమించిన అధికారాలను అడ్డు పెట్టుకుని, రాయల్టీని కేంద్ర ప్రభుత్వానికే చెల్లించాలన్నారు. ఫలితంగా ఖనిజ సంపద వున్న ప్రజలను, ప్రాంతాలను నిత్య పేదరికంలో వుంచారు. పాలక వర్గం, దళారీలు, దేశ విదేశీ కంపెనీలు లాభపడ్డాయి.

2) లైమ్‌స్టోన్ ఖనిజాన్ని వెలికి తీస్తున్న ఇండియా సిమెంట్స్‌పై తమిళనాడు ప్రభుత్వం%ఔ% రాజ్యాంగం 7వ షెడ్యూల్ లోని రాష్ట్ర జాబితాలోని 49, 50 ఎంట్రీల ప్రకారం భూమి పన్ను విధించింది. 1957లో చేసిన ఎం.ఎం.డి.ఆర్ చట్టాన్ని అడ్డం పెట్టుకుని రాయల్టీపై సెస్, పన్ను విధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని ఏడుగురు సభ్యులున్న సుప్రీంకోర్టు బెంచ్ తీర్పు ఇచ్చింది. రాయల్టీ అంటే పన్ను అన్నారు (ఇండియా సిమెంట్స్ వర్సెస్ తమిళనాడు గవర్నమెంట్ కేసు).

3) మరొక ప్రఖ్యాత కేసులో రాజ్యాంగ బెంచ్ పన్ను విధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు వుందన్నారు. రాయల్టీ అంటే పన్ను కాదన్నారు. అంతకు ముందు వున్న తీర్పులన్నిటికీ భిన్నమైన తీర్పు ఇచ్చారు. కేశోరామ్ ఇండిస్టీస్ వర్సెస్ వెస్ట్ బెంగాల్ రాష్ట్రం మధ్య నడిచిన కేసులో, రాజ్యాంగ బెంచ్ అందుకు విరుద్ధమైన తీర్పు ఇచ్చింది.

### చారిత్రాత్మక తీర్పు

జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం 2024 సంవత్సరం జులై 25న ఒక చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు రాష్ట్రాల అధికారాన్ని, ఫెడరలిజం స్ఫూర్తిని నిలబెట్టేదిగా ఉన్నది. ఖనిజాలను వెలికి తీసే భూమిపై పన్నులు, సెస్ వంటి లెవీలు విధించే అధికారం రాష్ట్రాలకే ఉందని, కేంద్రానికి ఆ హక్కు లేదని 8-1 మెజార్టీతో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుతో 1999 నుండి ఉన్న సివిల్ ఆప్పీల్ నెంబర్లు 4056%ఔ%4064 నుండి ఇప్పటి వరకు వున్న అతి పురాతనమైన కేసులన్నీ పరిష్కరింపబడ్డాయి.

### తీర్పులో ముఖ్యమైన అంశాలు

ఖనిజ హక్కులపై పన్ను విధించే శాసనాధికారం రాష్ట్ర శాసనసభలకు ఉంటుంది. కేంద్ర జాబితాలోని ఎంట్రీ 54 కింద ఖనిజ హక్కులపై పన్ను విధించే శాసనపరమైన సామర్థ్యం పార్లమెంటుకు లేదు. ఇది జనరల్ ఎంట్రీ. మినరల్ హక్కులపై పన్ను విధించే అధికారం రాష్ట్ర జాబితా2 లోని ఎంట్రీ 50లో పేర్కొనబడినందున, ఆ విషయానికి సంబంధించి పార్లమెంటు తన విశేష అధికారాలను ఉపయోగించజాలదు.

గనులు, క్వారీలతో కూడిన భూములపై పన్ను విధించేందుకు రాష్ట్ర జాబితా2 లోని ఎంట్రీ 49తో పాటు ఆర్టికల్ 246 ప్రకారం రాష్ట్ర శాసనసభలు శాసన సామర్థ్యాలను కలిగి ఉంటాయి. లిస్ట్ 2 లోని ఎంట్రీ 50కి సంబంధించి ఖనిజాభివద్ధికి సంబంధించిన చట్టంలో పార్లమెంటు విధించిన 'పరిమితులు' లిస్ట్ లోని ఎంట్రీ 49పై పని చేయవు. ఎందుకంటే రాజ్యాంగం ప్రకారం ఆ ప్రభావానికి ఎటువంటి నిర్దిష్ట నిబంధన లేదు.

అయితే కోర్టు విచారణలో ఆయిల్ ఫీల్డ్స్, మినరల్ ఆయిల్ రిసోర్సెస్, పెట్రోల్, పెట్రోలియం ఉత్పత్తుల గురించి లేకపోవడం విచారకరం.

# మహారాష్ట్ర ప్రభుత్వంతో మేఘా ఒప్పందం

## రెండు జల విద్యుత్ కేంద్రాల నిర్మాణం




హైదరాబాద్ :

మహారాష్ట్రలో 21 వేల కోట్ల పెట్టుబడితో 4,000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు భారీ పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్ కేంద్రాల నిర్మాణానికి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) ఒప్పందం కుదర్చుకుంది. ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో గురువారం జరిగిన ఒప్పంద కార్యక్రమంలో అక్కడి జల వనరుల శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి దీపక్ కపూర్, మేఘా సంస్థ తరపున కంపెనీ ప్రెసిడెంట్ ఆర్‌విఆర్ కిషోర్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ మాట్లాడుతూ నీటి వినియోగం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని అన్నారు. కామోడ్ వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌ను ఐదేళ్ళలో, ఘోస్లా పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌ను మూడున్నరేళ్లలో అందుబాటులోకి తేనున్నామన్నారు.

# హోమ్‌లేన్ చేతికి డిజైన్ కేఫ్

న్యూఢిల్లీ :

ఇంటీరియర్ డెకర్ సొల్యూషన్స్ సంస్థ హోమ్‌లేన్ తన పోటీ సంస్థ డిజైన్ కేఫ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. అదే విధంగా ఇన్వెస్టర్ల నుంచి కొత్తగా 30 మిలియన్ డాలర్లు (రూ.250 కోట్లు) నిధులు సమీకరించినట్లు హోమ్‌లేన్ తెలిపింది. ఈ నిధులను హీరో ఎంటర్‌ప్రైస్, వెస్ట్‌బ్రిడ్జ్ కాపిటల్ నుంచి పొందినట్లు తెలిపింది. ప్రస్తుతం ఈ రెండు సంస్థల రెవెన్యూ 108 మిలియన్ డాలర్లు (రూ.900 కోట్లు)గా ఉందని అంచనా వేసింది.



# పెరుగుతున్న క్రెడిట్ కార్డు డిఫాల్టర్లు

## రూ.2.6 లక్షల కోట్లకు బకాయిలు

## తిరిగి చెల్లించడంలో యువత విఫలం

న్యూఢిల్లీ :

ఇటీవల క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరిగిపోయింది. ఇదే క్రమంలో బకాయిలు చెల్లించలేక క్రమంగా డిఫాల్టర్లు పెరిగిపోతున్నారు. ఇది రుణగ్రహీతల బలహీన ఆర్థిక పరిస్థితులకు అద్దం పడుతోంది. ట్రాన్స్‌యూనియన్ సిబిల్ డాటా ప్రకారం.. 2023 మార్చి ముగింపు నాటికి 1.6 శాతంగా ఉన్న డిఫాల్టర్లు.. 2024 జూన్ నాటికి 1.8 శాతానికి పెరిగారు. మరోవైపు బకాయిల విలవ భారీగా పెరిగిపోతోంది. 2024 మార్చి ముగింపు నాటికి క్రెడిట్ కార్డు బకాయిలు ఏకంగా రూ.2.6 లక్షల కోట్లకు ఎగిశాయి. ఇంతక్రితం ఏడాది మార్చి నాటికి ఈ విలువ రూ.2 లక్షల కోట్లుగా నమోదయ్యింది. కరోనాకు ముందు 2019 మార్చి నాటికి బకాయిలు రూ.87,686 కోట్లుగా ఉన్నాయి. గడిచిన ఐదేళ్లలో ప్రతీ ఏడాది సగటున 24 శాతం చొప్పున పెరుగుతూ రావడం ఆందోళనకర అంశం."యువ మిలీనియల్స్ క్రెడిట్ కార్డు మొత్తం పరిమితిని ఉపయోగిస్తున్నారు. అనంతరం నేరుగా డిఫాల్ట్ చేస్తున్నారు. రుణాన్ని కూడా తిప్పికొట్టకుండా డిఫాల్టర్లుగా మారుతున్నారు." మాక్వారీ పరిశోధన విశ్లేషకుడు సురేష్ గణపతి పేర్కొన్నారు. క్రెడిట్ కార్డులలో నికర నష్టాలు 5-6 శాతానికి దగ్గరగా ఉన్నాయన్నారు. గడిచిన త్రైమాసికంలో ఎస్‌బిఐ కార్డు 7.5 శాతం నికర క్రెడిట్ లాస్ (ఎన్‌సిఎల్)ను చవి చూసిందన్నారు."రుణగ్రహీత వాయిదాలలో తిరిగి చెల్లిస్తారనే ఆలోచనతో తొలుత పెద్ద మొత్తంలో కొనుగోళ్లు చేయడంతో డిఫాల్ట్ ప్రారంభమవుతుంది. కానీ ఈ బాకీపై కొన్ని సార్లు సంవత్సరానికి 48 శాతం వరకు వడ్డీనీ చెల్లించాల్సి వస్తుంది. కనీస మొత్తాన్ని చెల్లించే వరకు రుణగ్రహీత పరిస్థితి దిగజారుతుంది. ఆ తర్వాత డిఫాల్ట్ అవుతున్నారు." అని డెట్ రిలీఫ్ వేదిక ఫ్రీడ్ సిఇఒ రితేష్ శ్రీవాస్తవా పేర్కొన్నారు.

### కొత్తగా 9.2 లక్షల కార్డుల జారీ..

ఈ ఏడాది ఆగస్టులో కొత్తగా 9.2 లక్షలకు పైగా క్రెడిట్ కార్డులు జారీ అయ్యాయని ఆర్‌బిఐ వెల్లడించింది. ఇంతక్రితం జులైలో 7.55 లక్షల కార్డులను అందించాయి. మొత్తం క్రెడిట్ కార్డుల సంఖ్య 10.55 కోట్లకు చేరాయి. ఈ కార్డుల జారీలో ప్రతీ ఏడాది సగటున 15.6 శాతం పెరుగుదల నమోదవుతోంది. గడిచిన ఆగస్టు నెలలో హెచ్‌డిఎఫ్‌సి అత్యధికంగా 2.41 లక్షల కార్డులను జారీ చేసింది. ఐసిఐసిఐ బ్యాంక్ 1.45 లక్షలు, యాక్సిస్ బ్యాంక్ 1.27 లక్షలు, ఎస్‌బిఐ కార్డ్స్ 1.1 లక్షల చొప్పున కొత్త క్రెడిట్ కార్డులను జారీ చేశాయి.




NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# కేంద్రం అప్పుల వేట

## వచ్చే ఆరు నెలల్లో రూ.6.61 లక్షల కోట్లు లక్ష్యం

## సెక్యూరిటీల జారీతో సమీకరణ

న్యూఢిల్లీ :

అప్పుల సమీకరణపై మోడీ సర్కార్ దృష్టి పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి మార్చి కాలం ద్వితీయార్థం (హెచ్2)లో రూ.6.31 లక్షల కోట్ల రుణాలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సెక్యూరిటీలను జారీ చేయడం ద్వారా అప్పులను పొందాలని నిర్దేశించుకుంది. దీంతో రెవెన్యూ లోటును పూడ్చుకోనున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. "2024-25 బడ్జెట్‌లో రూ.14.01 లక్షల కోట్ల అప్పులను తీసుకోవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో 47.2 శాతానికి సమానమయ్యే రూ.6.61 లక్షల కోట్లను ద్వితీయార్థంలో మార్కెట్ల నుంచి పొందాలని నిర్దేశించుకుంది. ఇందుకోసం డేటెడ్ సెక్యూరిటీలను జారీ చేయడంతో పాటుగా సావరిన్ గ్రీన్ బాండ్లను జారీ చేయడం ద్వారా రూ.20,000 కోట్ల అప్పులను తీసుకోవాలని నిర్ణయించాం." అని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ అప్పులను 21 వారాల్లో వేలం ద్వారా పొందనున్నట్లు తెలిపింది. ఇందుకోసం 3,5,7,10,15,30,40,50 సంవత్సరాల కాలపరిమితి కలిగిన సెక్యూరిటీలను జారీ చేయనుంది. రూ.14.13 లక్షల కోట్ల రుణం తీసుకోనున్నట్లు 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. ఇంతక్రితం ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.15.43 లక్షల కోట్ల అప్పులను సమీకరించారు.



# ఎస్సై కుమారుడి బెదిరింపులకు యువకుడు బలి..





**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

ఎస్సై కుమారుడి బెదిరింపులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం వెలుగు చూసింది. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని భగత్ సింగ్ నగర్ కు చెందిన కేకే5 గని కార్మికుడు దాసరి నారాయణ సరోజ దంపతుల కుమారుడు రాజేష్ 32 హైదరాబాద్ లోని కూకట్ పల్లి నిజాం చెరువులో దూకి బుధవారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై కుమారుడు బొంతుల వినయ్, కొత్తపల్లి శ్రీనివాస్ లు బెదిరింపులతో ఆత్మహత్య చేసుకోవడం జరుగుతోందని సెల్ఫీ వీడియో తీసుకొని భార్య కుశు మలకు, పలువురు స్నేహితులకు మృతుడు రాజేష్ బుధవారం సాయంత్రం పంపించారు. మృతుడి భార్య ఫిర్యాదుతో మొబైల్ లొకేషన్ ఆధారంగా రెండు రోజుల పాటు గాలింపు చేపట్టాగా శుక్రవారం ఉదయం రాజేష్ మృతదేహాన్ని గుర్తించారు హైదరాబాద్ పోలీసులు. మృతుడి మామా గాదె రవి మాట్లాడుతూ ఎస్సై కుమారుడు బొంతుల వినయ్, కొత్తపల్లి శ్రీనివాస్ ల అక్రమ వడ్డీ వ్యాపారం, ఉద్యోగుల పేరుతో మోసాలు చేస్తూ మితిమీరిన బెదిరింపులకు పాల్పడి రాజేష్ దంపతులకు చెందిన పెద్దపల్లి ప్రాంతంలోని భూమిని లాక్కున్నారాని ఏమి చేయలేక నిస్సహాయతతో బలవన్మరణానికి రాజేష్ పలుపడినట్లు తెలిపారు. వినయ్, శ్రీనివాస్ లకు గత నెలలో ముప్పై ఐదు లక్షల రూపాయలను రాజేష్ చలించినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తూ విలపిస్తున్నా ఘటన బస్తి ప్రజలను కన్నీరు పెట్టించింది.

# విద్యార్థులతో ప్రముఖ మానసిక వైద్యుడు సునీల్..




**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

మంచిర్యాల జిల్లాలోని కాసిపెట్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో శుక్రవారం టేలి మానస్ కార్యక్రమాని మానసిక వైద్యనిపుణులు సునీల్ కుమార్ నిర్వహించారు. మెంటల్ హెల్త్ అవేర్నెస్ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎన్.శంకర్ అద్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డా సునిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడానికి ముందుకు వెళ్లే మార్గాన్ని నిర్దేశించారు. ప్రతినిత్యం లక్ష్యాలను చేరుకోవడానికి వాటికి సంబందించిన పుస్తకాలు, సేకరించుకొని సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. విద్యార్థి దశలో ప్రవర్తనలో మార్పు, ఆలోచన విదానంలో మార్పు ఉండాలని సూచించారు. మంచి కళలను అభిరుచులను, లక్ష్మాలను ఏర్పరచుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మానసిక వైద్య నిపుణులు చెప్పిన అంశాలు దృష్టిలో ఉంచుకొని తప్పకుండా వాటిని పాటిస్తే ఏదైనా సాధించగలరని విద్యార్థులకు తెలియజేశారు.



# అసంఘటిత కార్మిక శక్తి..


ఒక ఉద్యమం పుట్టింది. అది మధ్యప్రదేశ్ లోని ఛత్తీస్ ఘడ్ ప్రాంతాన్నే కాదు దేశ కార్మిక, శ్రామిక, రైతాంగ లోకాన్ని ఆలోచింపజేస్తూ పేద ప్రజలకు పెద్దదిక్కుగా నిలిపి నేటికీ అనేక ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచింది. ఛత్తీస్ గఢ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడక ముందు నాటి మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని ఏడు జిల్లాలు రాయ్ పూర్, దుర్గ్, రాజ్ నంద్ గావ్, సర్గుజా, బిలాస్ పూర్, రాయ్ గఢ్, బస్తర్ ప్రాంతాలు ఇనుప ఖనిజం, బొగ్గు, సున్నపురాయి, డోలమైట్, అనేక ఇతర నిక్షేపాలకు ప్రసిద్ధిగా పేరుగాంచాయి. 1959 నెహ్రూ ప్రభుత్వం దుర్గ్ జిల్లాలోని భిలాయ్ లో సోవియట్ యూనియన్ సహకారంతో ప్రభుత్వ రంగంలో భిలాయ్ స్టీల్ ఫ్యాక్టరీని నెలకొల్పింది. ఆ ఫ్యాక్టరీ దేశంలోనే ఉక్కు ఉత్పత్తిలో అతిపెద్ద కర్మా గారంగా రూపాంతరం చెందింది.పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ సమీపంలోని జూల్ప యిగురిలో 1942 సెప్టెంబర్ 18న జన్మించిన శంకర్ గుహ నియోగి వారి కుటుంబంలో పెద్దవాడు. తండ్రి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. నియోగి పంతొమ్మిది సంవత్సరాల వయసులోనే బంధువుల ఇంటికి వచ్చి భిలాయ్ స్టీల్ ఫ్యాక్టరీలో ఉద్యోగం పొంది బ్లాస్ట్ అండ్ ఫర్నేన్స్ యాక్షన్ కమిటీ అనే కార్మిక సంఘాన్ని స్థాపించి సమరశీలమైన పోరాటాలు సమ్మెలు చేయడం ప్రారంభించారు.

## కార్మికులకు ఏకం చేసి..

అధిక వెట్టిచాకిరి, చాలీచాలని జీతాల నడుమ చిన్నాభిన్నం అయి బ్రతుకీడుస్తున్న కార్మికులందరి చేత మద్యపానానికి వ్యతిరేకంగా నియోగి ప్రమాణం చేయించడంతో అక్కడ సంపూర్ణ మద్య నిషేధం జరిగింది. ముఖ్యమంత్రి అర్జున్ సింగ్ హయాంలో పారిశ్రామిక ప్రాంతంలో మద్య నిషేధం అమలవడంతో ప్రభుత్వానికి కంటగింపుగా నియోగి మారారు. ఇదే క్రమంలో ఛత్తీస్ గఢ్ ముక్తి మార్చ్ ఉద్యమం ప్రారంభం కావడం అది ధవణంలా వ్యాపించడం జరిగిపోయింది. సంఘటిత అసంఘటిత కార్మికుల నడుమ ఉన్న అంతులేని అంతర్యాలు అర్థం చేసుకొని వారందరినీ ఒకటిగా చేయడం మొదలు కార్మికులు సమ్మె చేసే క్రమంలో జీతభత్యాలు లేక కార్మిక కుటుంబాలు ఆకలితో అలమటించవద్దని సమీప గ్రామాల రైతుల నుండి కార్మికుల కుటుంబాలకు కాయకురగాయలు, బియ్యం, అందించడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. తిండి గింజలకు కొదవ లేని కార్మికుల తమ పోరాటం నిర్విరామంగా కొనసాగించడం గొప్ప చరిత్ర. ఎమర్జెన్సీ కాలంలో అరెస్ట్ అయి 13 నెలలు జైలు జీవితం అనుభవించిన ఆయన తన జీవితంలో 26 సార్లకు పైగా జైల్లో ఉన్నారు. ఆంగ్లేయుల గుండెల్లో గుబులు పుట్టించిన షాహిద్ వీర్ నారాయణ సింగ్ పేరుతో పాటుగా, తమ హక్కుల కోసం జరిగిన పోరాటంలో పోలీస్ కాల్పుల్లో అమరులైన అమాయకులైన ఆదివాసీ కార్మికులు, బాల నాట్య కళాకారుల పేరిట రోగిని ప్రేమించి రూపాయిని ద్వేషించి షాహీద్ ఆసుపత్రిని నిర్మించి ప్రజలందరికీ ఉచిత సేవలు అందించారు. అది ఇప్పటికి వైద్యులు సైబల్ నేతృత్వంలో స్వచ్ఛందంగా సేవలందించడం విశేషం. ధనిక భూస్వామి, కాదు పేద ప్రజలకు నిలయమైన ఛత్తీస్గఢ్ లో ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలపై స్వార్థ ప్రయోజనాలే ఆధిపత్యం కొనసాగాయి. ఈ ప్రాంతంలోని సహజ వనరులను దోపిడీ చేయడంలో పారిశ్రామికవేత్తలది పైచేయి కాగా సాధారణ ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలకు అంకురార్పణ చేసిన నియోగిపై జాతీయ భద్రతా చట్టం కింద కేసులు నమోదు చేశారు.

## వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు.

కార్మికులను దోచుకున్న పారిశ్రామిక వేత్తలను ఎదిరించి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముందు వరుసలో నిలిచి అనేక కేసులు, జైలు జీవితం గడిపారు. చివరకు తనను హత్య చేయచూస్తున్నారని రాష్ట్రపతికి నేరుగా నియోగి ఫిర్యాదు చేసిన స్థానిక అధికార యంత్రాంగం ఎటువంటి రక్షణ కల్పించలేదు. దీంతో 1991 సెప్టెంబర్ 28న తన ఇంట్లో నిద్రిస్తున్న నియోగిని కిరాయి హంతకుడు ప్లాటిన్ కాల్చి చంపించారు. ఇది దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. ఆ హత్య కేసును కార్మికుల డిమాండ్లతో కేంద్రం సీబీఐకి అప్పగించడంతో సెషన్స్ కోర్టు 1997లో ఐదుగురికి యావజ్జీవ కారాగార శిక్ష, కిరాయి హంతకుడికి మరణ శిక్ష ఖరారు చేయగా నిందితులు క్రింద కోర్ట్ తీర్పును సవాల్ చేస్తూ మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. 1998 కోర్టు నిందితులందరినీ నిర్దోషులుగా విడుదల చేసింది. దీంతో ఆ తీర్పు మీద అసంతృప్తి వ్యక్తం చేస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు తీర్పుతో ఏకీభవిస్తూ కిరాయి హంతకుడికి ప్లాటిన్ కు మరణ శిక్షకు బదులుగా యావజ్జీవ కారాగార శిక్షను ఖరారు చేస్తూ మిగిలిన వారిని విడుదల చేసింది ధర్మాసనం. కార్మిక సంఘం నాయకుడి హత్య కేసులో రాష్ట్ర పోలీసులు, సీబీఐ కలిసి దర్యాప్తు చేయడం దేశ చరిత్రలో మొట్టమొదటి కేసుగా నిలిచిపోయింది. నియోగి కేసుకు ముందు సింగరేణి నల్ల నేల మందమర్రిలో జరిగిన కార్మిక గుండెచప్పుడు వీటి అబ్రహం హత్య కేసు సైతం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది, అనంతరం తమ ఉనికి చాటుకొనే లక్ష్యంతో పీపుల్స్ వార్ వంటి గ్రూపులు రాధాకృష్ణ, నర్సయ్య వంటి పలువురు కార్మిక సంఘం నాయకులను హత్యలు చేసి కోల్ బెల్ట్ లో భయానక వాతావరణాన్ని సృష్టించాయి. ఛత్తీస్ గఢ్ ముక్తి మార్చ్ తో అసంఘటిత కార్మికులను సంఘటిత పరిచి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అసువులు బాసిన కార్మిక నాయకులుతో కార్మికులు, శ్రామికుల కోసం ప్రాణాలను త్యాగం చేసిన వారు కార్మికల గుండెల్లో చిరస్థాయిగా పదిలంగా ఉంటారు.



**(నేడు శంకర్ గుహ నియోగి వర్ధంతి)**
**రివాల్యూషన్ సంస్థ వ్యవస్థాపకుడు..**
**అనిల్ భగత్, జర్నలిస్ట్.**
**94917 43506**

# భగత్ సింగ్ వారసులెవరు?..

### విప్లవం అంటే బాంబులు తుపాకులు కాదు...

### జర్నలిజంలో భగత్ సింగ్..

షహిద్ భగత్ సింగ్ ఆ పేరు స్మరిస్తేనే భారతీయులందరి హృదయాలు ఉత్తేజితమవుతాయి. ఆయన గురించి మాట్లాడుకుంటే తెలియకుండానే పిడికిళ్ళు బిగుసుకుంటాయి. ఉరికొయ్యను ముదాడిన వీరులు అన్న భావన భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురుల రూపంలో మనకు సాక్షాత్కరిస్తుంది. 1907 సెప్టెంబర్ 28న పంజాబ్ రాష్ట్రంలోని బంగా ప్రాంతంలో విరమాత విద్యావతి, తండ్రి కిషన్ సింగ్ లకు భగత్ సింగ్ జన్మించారు.(ఆ ప్రాంతం నేడు పాక్ దేశంలో ఉంది). పదేళ్ల వయస్సులోనే భగత్ ను దేశానికి అంకితం చేస్తానని తాత అర్జున్ సింగ్ బంధు మిత్రుల నడుమ సంప్రదాయ కార్యక్రమంలో ప్రకటన చేశారు. భగత్ సింగ్ చిన్నాన్న అజిత్ సింగ్ స్వాతంత్ర్య పోరాటంలో జైల్ పాలయ్యారు. బాల్యం నుంచే భగత్ సింగ్ బ్రిటిష్ ప్రభుత్వ అణచివేతను చూస్తూ అనుభవిస్తూ పెరిగారు. జలియన్వాలాబాగ్ నరమేధంతో ఆంగ్లేయుల పై ప్రతీకారం తీర్చుకుందామని చిన్న వయసులోనే ప్రతిజ్ఞ బూనారు. మాతృదేశ విముక్తి అనే ఉన్నత ఆశయానికి అంకితం అవుతూ కుటుంబ సుఖాలు, వాంఛలకు అవకాశం లేకుండా ఇల్లు వదలి ఢిల్లీకి వెళ్లి యువకులు, విద్యార్థులతో కలిసి భగత్, భగవతీచరణ్ ఇద్దరే నౌ జవాన్ భారత్ సభను స్థాపించి భగత్ కార్యదర్శిగా ఉంటూ ఆగ్రా, అమృతసర్, లాహోర్, లక్నో లలో ముఖ్య కేంద్రాలును ఏర్పాటు చేసుకున్నారు. అర్జున్, ప్రతాప్, కీర్తి వంటి పత్రికలలో భగత్ సింగ్ పని చేస్తూ పలు సంపాదకీయాలు అందించారు, పలువురు జర్నలిస్టుల వార్త కథనాలకు వివరణను ఇచ్చారు..

### హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ లో చేరిక...

గదర్ పార్టీలో అత్యంత చురుకైన సభ్యులలో ఒకరైన కర్తార్ సింగ్ సరభాను 19 ఏళ్ల వయస్సులో 1915లో ఆంగ్ల ప్రభుత్వం ఉరి తీసింది. హెచ్.ఆర్.ఏ సంస్థ ఏర్పాటు దాని మనుగడ ఆయుధాలను సమకూర్చుకోవడం కోసం 1920లో కాకోరి కుగ్రామం వద్ద రైలు దోపిడీ చేసి ప్రభుత్వ నగదును దోచుకున్న సంఘటన జరిగింది. ఈ కుట్ర కేసులో అశ్వకుల్లా ఖాన్, రామ్ ప్రసాద్ బిస్మిల్, రోషన్ సింగ్, రాజేంద్ర లాహిరిలను ఉరి తీయగా, నలుగురికి యావజ్జీవ శిక్ష ఖరారు కాగా అండమాన్ జైలుకు తరలించారు, మరో 17 మందికి యావజ్జీవ శిక్ష విధించగా వారిలో చంద్ర శేఖర్ ఆజాద్ మాత్రం తప్పించుకున్నారు. భగత్ సింగ్ హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ సంస్థలో చేరి కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ తమ ఆదర్శ త్యాగమూర్తి కర్ధార్ సింగ్ పేరిట సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆజాద్ సంతకం చేసిన కరపత్రాలను మిత్రులతో కలిసి పంచిపెడుతూ ప్రజలను చైతన్య పరిచారు. కరపత్రాల్లో రైతులు, కార్మికులు, శ్రామికులు, వెట్టిచాకిరి, ఆంగ్లేయుల దోపిడీలు, భారతీయ తొత్తుల గురించి క్లుప్తంగా వివరించారు. షేర్ ఇ పంజాబ్ అని అందరూ గౌరవంగా పిలుచుకునే లాలా లజపతి రాయ్ సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా లాహోర్ లో చేస్తున్న శాంతియుత ప్రదర్శన పై లాఠీ ఛార్జ్ చేసి వృద్ధుడు లాలా మరణానికి కారకులైన సాండర్స్ను ప్రతీకారంగా రెండు నెలల






వ్యవధిలో ఆజాద్, రాజ్ గురు, భగత్ సింగ్ లు హత్య చేశారు. అక్కడి నుండి పారిపోతుండగా వెంబడించిన భారతీయ కానిస్టేబుల్ చిన్నన్ సింగ్ ను చంద్ర శేఖర్ ఆజాద్ పొరపాటున కాల్చి చంపి ముగ్గురు అంతకుముందే దొంగిలించిన సైకిల పై తప్పించుకున్నారు. ఈ హత్య కేసులతో పాటుగా పలు కుట్రలకు పాలుపడినట్లు, బాంబుల తయారీ కేంద్రాలకు సంబంధించి వివిధ కేసులు హెచ్.ఎస్.ఆర్.ఏ సభ్యుల పై నమోదయ్యాయి. లాలా లజిపతి రాయ్ మరణానికి కారణమైన సాండర్స్ను హత్య చేసి పారిపోతుండగా అడ్డు వచ్చిన భారతీయ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తమ చేతిలో హత్యకు కావడం పట్ల చింతిస్తూ గోడ పత్రలను అంటించారు. రహస్య జీవితం గడుపుత కలకత్తా, ముంబై, నాసిక్, రత్నగిరి, లక్నో ఇలా వివిధ ప్రాంతాల్లోని విప్లవకారులను కలుస్తూ వారి వద్ద సమాచారం పంచుకుంటూ భవిష్యత్ ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు.

### పార్లమెంటులో బాంబులు..

పార్లమెంటులో పారిశ్రామిక, ప్రజాభద్రత, వంటి కఠినమైన చట్టాలను ఆంగ్ల ప్రభుత్వం ప్రవేశపెటుతున్న నేపథ్యంలో ప్రభుత్వ నిరంకుశ విధానాలకు నిరసనగా భగత్ సింగ్, భటుకేశ్వర్ దత్ లు పార్లమెంటులో బాంబులను విసిరారు. తమ విప్లవ ప్రచారానికి న్యాయస్థానాన్ని వేదికగా ఉపయోగించు కోవాలని నిర్ణయించుకుని పారిపోయి అవకాశాలు ఉన్న అక్కడే ఉండి అరెస్టయ్యారు. అనంతరం న్యాయస్థానంలో అసెంబ్లీ బాంబు కేసులో భగత్ సింగ్ ఇలా వ్యాఖ్యానించారు. విప్లవం అంటే అన్ని సందర్భాల్లోనూ రక్తంతో తడిసిముద్దయ్యే పోరాటాలే కానక్కరలేదు. అది బాంబులు, తుపాకులు మాత్రం కాదు, అన్యాయం, అసమానత్వం ఆధారంగా ఏర్పడిన ప్రస్తుత సామాజిక విధానాలో మార్పు తేవడమే విప్లవం. విప్లవం అంటే హింసకూ, తీవ్రవాదానికీ సమానమైనది కాదు, దాని తొలి లక్ష్యం దేశానికి స్వేచ్ఛ వాయువులు ప్రసాదించడం, సామ్రాజ్యవాదాన్ని కూలదోయడం. మనిషి మనిషిని దోచుకునే స్థితిని అంతం చేయడం. విప్లవాన్ని రాజకీయ, ఆర్థిక దోపిడీకి ఏమాత్రం సాధ్యంకాని ఒక నూతన సామాజిక కార్యక్రమాన్ని ఆవిష్కరించడానికి ఉద్దేశించిన సామాజిక, రాజకీయ, ఆర్థిక, స్వాతంత్ర్య అంశంగా గుర్తించాలి. బాంబుల తయారీ విధానం గురించి వివరించే క్రమంలో అక్కడ ఉన్న జర్నలిస్టులు వార్త స్వీకరించి ప్రచురించడంతో దేశంలో అనేకమందికి బాంబుల తయారీ శిక్షణను అందించినట్లు అయింది.

### విప్లవం వర్ధిల్లాలి..

కేసుల విచారణలో జైలు శిక్ష అనుభవిస్తూ ఖైదీల హక్కులకై నిరాహారదీక్షలు చేస్తున్న క్రమంలోనే దేశవ్యాప్తంగా ప్రజలు భగత్ సింగ్ కు సంగీభవ కార్యక్రమాలను చేపట్టి మద్దతు ప్రకటించారు. భగత్ సింగ్ ఓ లేఖలో ఇలా రాసారు నీరసమైన స్ఫూర్తి స్థానంలో విప్లవ స్ఫూర్తిని నింపాలి లేదంటే దిగజారిన విప్లవాల విలువలదే పై చేయి అవుతుంది. తిరోగమన వాదుల వల్ల మొత్తం మానవ జాతే దారి తప్పుతుంది. ఆ స్థితిలో మనిషి పురోగతి స్తంభించిపోతుంది. ప్రజల్లో ఎప్పటికీ విప్లవ స్ఫూర్తి వ్యాప్తి చెందుతూ ఉండాలి. దానివల్ల తిరోగమన శక్తులు బలపడటానికి అవకాశముండదు. పురోగతికి ఏర్పడే ఆటంకాలను నిరంతరం తొలగిస్తుండాలి. పాత వ్యవస్థ ఎప్పుడూ మార్పు చెందుతూ నూతనత్వానికి అవకాశం ఇవ్వాలి. ఆ విధంగా ప్రపంచాన్ని చెడగొట్టకుండా ఒక మంచి వ్యవస్థ అడ్డుపడుతుంది. ఈ ఆశయంతోనే మేము ఇంక్విలాబ్ జిందాబాద్ (విప్లవం వర్ధిల్లాలి) అని గొంతెత్తి నినదిస్తుంటాం అని ఉరితాడును ముదాడినారు. రాజకీయ అధికారం కోసం నక్సలైట్లు దేశ భక్తులతో పోల్చుతూ ఓటర్ల సానుభూతి పొంది అధికారంలోకి వచ్చిన పాలకులు మావోయిస్టులు ఇరువురు కలిసి ప్రజల యోగక్షేమాలు మరచిపోతున్నారు. భవిత భవిష్యత్ అంధకారం చేస్తు ప్రజల ఆత్మబలిదానాల మీద అవకాశవాద ప్రకటనలు చేసేవారే నేడు భగత్ సింగ్ వారసులుగా ప్రకటించుకోవడం త్యాగమూర్తుల త్యాగాలను తాకట్టు పెట్టడం తప్ప మరొకటి కాదు.

**జర్నలిస్ట్**
**అనిల్ భగత్**
**రివేల్యూషన్ సంస్థ**
**9491743506**

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శనివారం
28-09-2024




## వరద బాధితులకు లక్ష రూపాయలు విరాళం అందించిన దోర్నాల డీలర్స్ అసోసియేషన్



పెద్ద దోర్నాల  నీలగిరి వార్త సెప్టెంబర్ 27.

విజయవాడ వరద బాధితుల సహాయార్థం పెద్ద దోర్నాల మండల డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేసు. నాగేంద్రబాబు. ఆధ్వర్యంలో 1,00000/ లక్ష రూపాయలు, పెద్ద దోర్నాల మండల డీలర్ల అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు, సహాయ నిధి కింద,ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి. ఎడిషన్ బాబు కు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అకౌంట్ సెక్షన్,సుబ్బయ్య,పెమ్మసాని. మల్లయ్య, తంగిరాల చెన్నారెడ్డి,చిట్యాల.వెంకటేశ్వర రెడ్డి,షేక్ ఇస్మాయిల్ మండల ప్రధాన కార్యదర్శి,ఆర్ ఐ.వి. నాగేశ్వరరావు,మరియు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయవాడ వరద బాధితులకుతమవంతు కృషి చేసినందుకు,గూడూరి. ఎడిషన్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్ పై ఆగిన బస్సు




ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిది

జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన తాపాస్ విద్య సంస్థల బస్సు లక్కవరంలో రోడ్డుపై ఆగిపోవడంతో సమయానికి ఇంటికి చేరవలసిన విద్యార్థులు రోడ్లపై నిలబడి మరో బస్సు కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి కండిషన్ లేని బస్సులు నడుపుతూ ఒక్కరోజు లేట్ అయినముక్కు పిండి వసూలు చేస్తున్న ఫీజులు బస్సులు మేయేంటేనేన్స్ సరిగా ఉండాలి అని కోరుతున్నా తల్లి తండ్రులు.

## గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి



అమరావతి నీలగిరి వార్త

గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు శుక్రవారం రాజధానిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో జాతీయ ఆర్ఎంపి, పిఎంపి సంఘాల సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు కొండిశెట్టి సురేష్ బాబు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా కొండిశెట్టి సురేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 75 వేల మంది ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో, మురికివాడల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో గ్రామీణ వైద్యులు ప్రజలకు చేసిన సేవలను వివరించారు. ఎందరో కరోనా రోగుల ఇళ్లకు నేరుగా వెళ్లి ధైర్యంగా చికిత్సలు అందించింది గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపి, పిఎంపిలేనని వివరించారు. యువగళం పాదయాత్రలో గ్రామీణ వైద్యులైన మేము తమరి దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. అయితే అప్పట్లో గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలు తనకు తెలుసని, తాము అధికారంలోకి రాగానే గ్రామీణ వైద్యులుగా ప్రభుత్వ గుర్తింపు ఇస్తామని చెప్పినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తైన సంధర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామమన్నారు. వంద రోజుల్లోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఈ నేపథ్యంలో ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సమస్యలను కూడా ప్రత్యేక దృష్టితో ఆలోచించి ప్రభుత్వ పరంగా తమకు గుర్తింపునివ్వాలని కోరారు. అలాగే 108, 104, ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలిపారు. దానికి మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు జాతీయ ఆర్ఎంపి, పిఎంపి సంఘాల సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు కొండిశెట్టి సురేష్ బాబు తెలిపారు. ఆయన వెంట ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.



హన్మకొండ నీలగిరి వార్త

వరంగల్ జిల్లా  హనుమకొండ భద్రకాళి దేవాలయంలో ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ బానోత్ రవీందర్ మరియు మల్లేశం కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ రోజు భద్రకాళి పూజారులచే ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్ బ్రోచేర్స్ని పూజ చేయించి భద్రకాళి అయ్యగారు చేత  దేవాలయంలో విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లంబాడా లైవ్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్, అలువాల రాజ్ కుమార్, సోమేశ్వర్, ఎండి కాసిం భూక్య మోహన్ నాయక్, అశోక్, పున్నం, కరంటోత్ తిరుపతి నాయక్, లాకవత్ సుమన్, తాళ్లపల్లి నవీన్ మొదలైన వారు పాల్గొని బ్రోచర్స్నీ  విడుదల చేయడం  జరిగింది. తరువాత ఆఫీసులో సభ్య త్వం నమోదు చేసుకోవడం జరిగింది. ప్లాట్స్ బుకింగ్ కూడా చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సహకరించిన కమిటీ సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ బానోత్ రవీందర్ నాయక్ మల్లేశం కృష్ణ ప్రసాద్

## ధాన్యం ఆరబెట్టే యంత్రం రైతులకు అందుబాటులోకి వచ్చింది

### రోజుకు మూడు టన్నుల ధాన్యం ఆరబెట్టే యంత్రం కేవలం రూ. 8.50 లక్షలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రతి ఏటా వానాకాలం సీజన్, యాసంగి సీజన్ లో పండించిన వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, సోయా ఇతర పంటలు చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షాల ధాన్యం తడిసిపోయి రైతులు అప్పుల పాలవుతున్నారు. ఆరబెట్టిన వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, సోయా పంటలు అకాల వర్షాలతో తడిసి ముద్దయి మొలికెత్తి వ్యాపారస్తులు తీసుకునే పరిస్థితి రావడం లేదు... దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులను ఆదుకోవడానికి నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డి అనే రైతు దాన్యం ఆర పెట్టుకోవడానికి యంత్రం కొనుగోలు చేసి ,మార్కెట్లోకి తీసుకువచ్చారు. వారం రోజుల క్రితం హైదరాబాద్ నుంచి రైతు రాజేందర్ రెడ్డి రోజుకు మూడు టన్నుల దాన్యం ఆరబెట్టే సామర్థ్యం గల యంత్రాన్ని కొనుగోలు చేశారు. ఈ యంత్రంలో తేమ శాతం నాలుగు నుంచి ఐదు శాతం వరకు తెలుసుకునే వీలు ఉంది. వరి, మొక్కజొన్న, పొద్దు తిరగుడు, సోయా ఇతరత్రా ధాన్యమును ఈ యంత్రం ద్వారా ఆరబెట్టుకునే వెసులుబాటు ఉంది. గంటకు 15 లీటర్ల డీజిల్ తో ఈ యంత్రం పనిచేస్తుంది. 45 హెచ్పి ట్రాక్టర్ ఉంటే ఈ యంత్రం పనిచేస్తుంది. గంటకు రూ. 2,500 చొప్పున యంత్రం రైతులకు అద్దెకు ఇస్తున్నారు. పంట పండించిన తర్వాత రోడ్లపై ఆరబెట్టడం, వర్షాలు పడడం వర్షాలకు దాన్యం కొట్టుకపోవడం, ధాన్యం మొలకెత్తడం లాంటి పరిస్థితులు అన్నదాతలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య నుంచి గట్టెక్కించడానికి ఈ ధాన్యం ఆరబెట్ట యంత్రం రైతులకు ఎంతో మేలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అతి తక్కువ ధరతో లభించే ఈ యంత్రాన్ని పలు సహకార సంఘాలు కొనుగోలు చేస్తే రైతులకు ఎంతో మేలు చేసినట్లు ఉంటుంది. మరొకవైపు భూస్వాములు ఈ యంత్రాన్ని కొనుగోలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే బాల్కొండ మండలంలో రైతు రాజేందర్ రెడ్డి యంత్రం పని తీరును పరిశీలించారు. ఈ యంత్రం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ధాన్యాన్ని ఆరబెట్టుకోవడం రైతులకు ఎంతో సౌకర్యంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక అకాల వర్షాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తే పరిస్థితి లేదు. ఇలాంటి యంత్రాలు మార్కెట్లోకి మరిన్ని వస్తే అన్నదాతలకు బాసటగా నిలిచే అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయ శాఖ రాయితీపై ధాన్యం ఆరబెట్టుకునే యంత్రాలను అందిస్తే, ఎంత మంది రైతులు వీటిని కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎన్ఎస్ఎఫ్డిసి ఇన్నోవా బాధితులకు ఉపశమనం కల్పించాలి

కర్నూలు జిల్లా నీలగిరి వార్త (27 సెప్టెంబర్)

కర్నూలు టౌన్ ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ . ఈ సందర్భంగా మాట్లాడుతూ  అప్పటి ప్రభుత్వ హాయంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారికి అప్పటి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వారా నియమించబడ్డ ఎన్ ఎస్ ఎఫ్ డి సి స్కీం కింద ఇన్నోవా కార్లు ఉపాధి కోసం మంజూరు చేసింది బాధితులకు ఇన్నోవా కార్ల నుండి వచ్చే ఆదాయం తినడానికి పూట గడుపుకోవడానికి సరిపోతుంది తప్ప ఎలాంటి ఆదాయం లేదు. వాటి లోన్ పేమెంట్ రిటర్న్ కట్టాలని కార్పొరేషన్ నుండి నోటీసులు మంజూరు చేస్తూ లబ్ధిదారులను ఇబ్బంది పెడుతూ గ్యారెంటీ ఉన్న ప్రభుత్వ అధికారుల శాలరీస్ కట్ చేస్తూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇప్పటి కూటమి ప్రభుత్వం ఎన్ ఎస్ ఎఫ్ డి సి లోన్ ద్వారా తీసుకున్న ఇన్నోవా కార్ల బాధితులు ప్రభుత్వానికి రుసుం చెల్లించకుండా రుణమాఫీ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ డిమాండ్లతో కూడిన వినతి పత్రం కర్నూల్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కి వినిత పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూల్ సిటీ ప్రెసిడెంట్ గోవిందు మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## మహనీయుల జీవితాలను యువత అలవరచుకోవాలి



### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 27:

మహనీయుల జీవితాల నుంచి వారు పాటించిన విలువలను యువత నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. బాపూజీ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆశించిన మార్పు కోసం ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని తెలిపారు. వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చి కూడా గొప్ప ఆలోచనతో కొండా లక్ష్మణ్ బాపూజీ పని చేశారని అన్నారు. సమాజంలో ఆశించిన మార్పు తీసుకుని రావాలంటే గట్టి ఆలోచన, మంచి మనసు కావాలని అన్నారు. ప్రతి సంవత్సరం మహనీయుల జయంతి వేడుకల  నిర్వహణ ద్వారా యువకులు వారి జీవితం నుంచి చాలా నేర్చుకోవాలని అన్నారు. మనం ఆశించిన మార్పు  కోసం ఎన్ని కష్టాలు వచ్చినా దృఢంగా ఉండి సాధించాలని చేసి చూపించిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తన జీవితంలో క్విట్ ఇండియా పోరాటం, హైదరాబాద్ పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడారని, ఇది ఆయన జీవితం నుంచి మనం నేర్చుకోవాల్సిన గొప్ప విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. 40 సంవత్సరాల పాటు ఎన్ని కష్టాలు వచ్చినా పోరాటాన్ని కొండా లక్ష్మణ్ బాపూజీ విడిచి పెట్టలేదని, ఆయన జీవితం నుంచి నేటి యువత ఓపికను నేర్చుకోవాలని అన్నారు. జీవితంలో విజయం మనకు ఒక రోజు, రెండు రోజుల్లో రాదని, ఓపికతో కష్టపడి సాధించిన ఫలితాలే శాశ్వతంగా నిలిచిపోతాయని తెలిపారు. మహనీయులు అందించిన విలువలు ప్రతి రోజు స్మరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు అమరగాని వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీనివాస్, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెండెం జనార్ధన్, బండారు శ్రీను, బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి, ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీను, రిటైర్డ్ ఉద్యోగ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, పిల్లల మర్రి కొండలరావు, జిల్లా కోశాధికారి గుడ్ల వీరభద్రం, జిల్లా ఉపాధ్యక్షులు గుడ్ల శ్రీను, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులు టి. సంపత్ కుమార్, చందా వీరభద్రం, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఇందుమూరి సంధ్యారాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆదర్శం: గజర్ల దేవేందర్



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రి. ప్రజల శ్రేయస్సుకై కృషి చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆదర్శం అని ఏరియా జీఎం గజర్ల దేవేందర్ అన్నారు. ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని బాపూజీ చిత్ర పటానికి జనరల్ మేనేజర్ గజర్ల దేవేందర్ పూలమాలవేసి  వారి సేవలను గుర్తుచేశారు. భారత స్వాతంత్రోద్యమం, నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాటం, సామాజిక ఉద్యమాలు మొదలుకుని తెలంగాణ పోరాటం వరకు పోరాటమే తన జీవితంగా పయనించారని అన్నారు. 1952లో అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ నుండి శ్యాసనసభకు ఎన్నికయ్యారని, డిప్యూటీ స్పీకర్ గా పనిచేసి ప్రజాసేవలో రాణించారని, తాను పుట్టిన జన్మభూమి రుణం తీర్చుకునేందుకు 2010 వాంకిడిలో లక్ష్మణ్ సేవాసదన్ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సేవలు అందించారని అన్నారు. తెలంగాణ కోసం తన సర్వస్వాన్ని ధారపోసారని, వృద్ధాప్యంలో అద్దె ఇంట్లో ఉన్నారంటే వారి గొప్పతనాన్ని అర్థం చేసుకోవడమే కాకుండా వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి యం రాజేశ్వర్ రెడ్డి, ఎ ఐ టి యు సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, సి ఎం ఓ ఎ ఐ సెక్రటరీ పైడీశ్వర్, పర్సనల్ మేనేజర్ ఎస్ .శ్యాంసుందర్, డి వై పి యం ఆసిఫ్ మరియు హెచ్ ఓ డి లు, జి యం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

పెద్ద దోర్నాల  నీలగిరి వార్త  సెప్టెంబర్ 27.

తిరుమల లడ్డు ప్రసాదం విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేం దుకు, వైసిపి పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎర్రగొండపాలెం నియో జకవర్గ వైసీపీ శాసనసభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ నెల 28వ తేదీన శనివారము ఉదయము 9:30 గంటలకు పెద్దదోర్నాలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆల యములో ప్రత్యేక పూజలు,నిర్వహించడం జరుగును. కావున పెద్ద దోర్నాల మండలంలోని ప్రజా ప్రతినిధులు,ఎంపీపీ, జడ్పీటిసి, మండల నాయకులు,సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు ప్రజలందరూ పాల్గొని పూజా కార్యక్రమంలో జయప్రదం చేయాలని గంట వెంకట రమణారెడ్డి, వైఎస్ఆర్సిపి, కన్వీనర్,పెద్ద దోర్నాల కోరారు.

## మెదడుకు సమయం ఇవ్వండి



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (27 సెప్టెంబర్)

మీకుఎదురైన ఓటమిని తట్టుకోలేక ఆ బాధను, కోపాన్ని మీమీద, వాళ్ల మీద చూపించే కన్నా... కొన్ని నిమిషాలు శాంతంగా ఉండడానికి ప్రయత్నించండి. కోపం చల్లారుతుంది. ఆవేశం తగ్గుతుంది. మెదడు మళ్లీ పనిచేయడం మొదలు పెడుతుంది. భవిష్యత్తు కోసం ఏం చేయాలో ఆలోచించడానికి మెదడుకు ఆ సమయాన్ని ఇవ్వండి. క్షణాల్లో విపరీత నిర్ణయాలు తీసుకోకండి.ఓటమి ఎదురవగానే కంగారు పడితే వెంటనే శరీరంలో ఒత్తిడి హార్మోన్లు విడుదలవుతాయి. ఆ సమయంలోనే ఆలోచనా శక్తి మన ఆధీనంలో ఉండదు. తట్టుకోలేని స్థాయిలో ప్రతిస్పందనలు కలుగుతున్నప్పుడు ఒంటరిగా ఉండకండి. ఎవరు సలహా  సహకారాన్ని తీసుకోండి. వారితో మీ బాధను  పంచుకోవద్దు . వీలైతే దాచుకోండి ఒత్తిడి హార్మోన్ల విడుదల తగ్గుతుంది. మీకు మానసికంగా భారం తగ్గినట్టు అనిపిస్తుంది. విపరీత నిర్ణయాలు తీసుకునే అవకాశం కూడా తగ్గుతుంది. మిమ్మల్ని బలహీనుడిగా చూసుకుంటే మీరు మరింత బలహీన పడేఅవకాశం ఉంది. సమస్యలు అవాంతరాలు కావు... అవి మీకు దారి చూపే మార్గదర్శకాలు అనుకోండి. ఏదైనా జీవితంలో సాధించాలంటే ముందు మిమ్మల్ని మీరు నమ్మాలి. మీమీద మీకే నమ్మకం లేకపోతే ఎదుటివారికి ఆ నమ్మకం ఎక్కడ్నించివస్తుంది.

## చరిత్ర పట్ల విద్యార్థినులకు అవగాహన ఉండాలి

**జెడ్పి సిఇఓ దీక్ష రైనా**




**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 27:**
విద్యార్థులకు చరిత్ర పట్ల అవగాహన ఉండాలని, ఇందుకై విజ్ఞాన, విహార యాత్రలు చేపట్టాలని జెడ్పి సిఇఓ దీక్ష రైనా అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని నేలకొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు విజ్ఞాన యాత్రలో భాగంగా నేలకొండపల్లి బౌద్ధ స్థూప సందర్శన చేశారు. జిల్లా పర్యాటక అధికారి బి. సుమన్ చక్రవర్తి బౌద్ధ స్థూపం చరిత్ర, దాని విశేషాలు సమగ్రంగా విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి సిఇఓ చరిత్ర పట్ల అవగాహనతోనే అభివృద్ధి సాకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న భువనేశ్వరి పీఠము స్వామి



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి భువనేశ్వరి పీఠము స్వామికి ఆలయ పండితులు స్వస్తితో స్వాగతం పలికారు పీఠాధిపతులు ప్రత్యేక పూజలు చేసుకున్న అనంతరం ఆలయ ఈఓ వినోద్ రెడ్డి వారికి స్వామి వారి కళ్యాణ మండపంలో ప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఏఈఓ బ్రహ్మన్న శ్రీనివాస్ ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్ ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య నరసింహచారి యదులాపురపు శివఆలయఉద్యోగులు పాల్గొన్నారు.

## పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
జిల్లా సంక్షేమ శిశు శాఖ అధికారి లక్ష్మిరాజం ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో కట్ట రాజయ్య ఫంక్షన్ హాల్ నందు జిల్లా మహిళలు పిల్లలు వికలాంగులు వయోవృద్ధుల శాఖ వారి ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు నిర్వహించిన సామూహిక సీమంతం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు ప్రభుత్వ విప్ చిన్నారులతో సరదాగా గడిపారు అనంతరం పిల్లలకి అన్న ప్రసన నిర్వహించారు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటూ ఉండాలి అని ఐసిడిఎస్ పిడి లక్ష్మిరాజం తెలిపారు ఇట్టి కార్యక్రమంలో వేములవాడ సిడిపిఓ సౌందర్య ఏసిడిపిఓ సుచరిత సూపర్వైజర్లు అంజమ్మ శంకరమ్మ నిర్మల సరిత మమత కనుకమ్మ వేములవాడ ప్రాజెక్టు అన్ని అంగన్వాడి టీచర్లు సిబ్బంది గర్భిణీ స్త్రీలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘన నివాళుర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ విముక్తికి. ప్రత్యేక రాష్ట్ర సాధనకు అవిరాలకు కృషి చేసిన అలుపెరుగని పోరాట యోధుడు ఉద్యమజీవి, శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, పట్టణ కౌన్సిలర్లు, పాత శివ కృష్ణమూర్తి, ఇమ్రాన్ మొయినుద్దీన్ లడ్డు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన




**జహీరాబాద్ నీలగిరి వార్త 27:**
పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో బిగ్ టీవీ ఆధ్వర్యంలో బాలాజీ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని శాంతి నగర్‌లో గల కె. జి. ఎన్. ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జహీరాబాద్ డీఎస్పీ రాం మోహన్ రెడ్డి, జహీరాబాద్ టౌన్ ఎస్ ఐ ఎం. కాశీ నాథ్ లు ముఖ్య అతిధులుగా హాజరైయి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని, ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని ఆ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ రోజు నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిభిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు కొనసాగింది. ఈ సందర్బంగా సుమారు 200 నుండి 250 వరకు మహిళలు, పురుషులు ఈ ఉచిత మెగా శిబిరానికి హాజరయ్యారు. ఈ ఆరోగ్య శిభిరంలో బాలాజీ ఆసుపత్రికి చెందిన అనుభవజ్నులైన గైనకాలజిస్ట్రేషన్, జనరల్ పిజీషియాన్, క్రిటికల్ కేర్ ఏమర్జెంజి డాక్టర్ లు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించుకొన్న రోగులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన బిగ్ టీవీ యాజమాన్యానికి దీనికి సహకరించిన బాలాజీ ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ వాయిస్ ఛైర్మెన్ ఖాజామియా, ఎం ఐ ఎం పార్టీ మున్సిపల్ మాజీ వాయిస్ చైర్మెన్ అజ్మత్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మాజీ కౌన్సిలర్ శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాఫర్, నంద కిశోర్ యాదవ్, హన్మంత్ యాదవ్, పాషా, జగన్, అబ్దుల్ కరీం, హరికృష్ణ, దినేష్ యాదవ్, తుకారాం, బాలు చెందర్, మోసిన్, బాలాజీ సుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.

## దేవుని ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలి

**78వ చర్చి ఆవిర్భావ వేడుకలకు హాజరుకావడం సంతోషకరం**

**మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు**





**నీలగిరి వార్త: మెదక్ జిల్లా ప్రతినిది:సెప్టెంబర్ 27:**
మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రపంచలోని ఆసియా ఖండంలో రెండవ ఏసు ప్రభు చర్చి ఆలయాన్ని పురస్కరించుకొని ఇతర రాష్ట్రాల భక్తుల ఆశీర్వాదం కోసం ఏసుక్రీస్తు ప్రభువు దేవుని ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాల తో ఉండాలని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంఛిన మెదక్ కెతిడ్రల్ చర్చి 78 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా మెదక్ కెతిడ్రల్ చర్చి పెద్దలు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలునిర్వహించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 79 వ చర్చి వార్షికోత్సవంలో పాల్గోనడం సంతోషకరంగా ఉందని ఆయన పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యంగౌడ్, ప్రవీణ్ గౌడ్, బొజ్జపవన్, రాగి అశోక్,సమీ,ఎస్.డి. క్రిష్ణ, పోచేందర్, శ్రీనివాస్ చౌదరి, పేరూరి శంకర్,బాని, మందుగుల గంగాధర్, సంగమేశ్వర్, సంపత్ లతో పాటు తదితరులు పాల్గోన్నారు. త్యాగానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ బలహీనవర్గాల ఆత్మగౌరవ పతాక త్యాగానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజి అని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని స్థానిక రాందాస్ చౌరస్తాలోని ఆయన జయంతిని పురస్కరించుకోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**జహీరాబాద్ నీలగిరి వార్త 27:**
రాజీ లేని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పద్మశాలి సంఘం జహీరాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అసిఫాబాద్ తాలూకా వాకండి గ్రామంలో పోశెట్టి అక్కమ్మ దంపతులకు తేదీ 27సెప్టెంబర్, 1915లో వారు జన్మించారు. వీరిది నిరుపేద కుటుంబం. 1.1952 సంవత్సరంలో తొలిసారిగా అసిఫాబాద్ నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందారు . 2.1957 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతిగా ఎన్నికైనారు. 3.1960లో దామోదరం సంజీవయ్య మంత్రి వర్గంలో ఎక్సైజ్, చేనేత మరియు చిన్న తరహా పరిశ్రమల మంత్రిగా బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార మంత్రిగా పనిచేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన చేనేత కార్మికుల కష్టాలను తొలగించేందుకు చేనేత సహకార సంఘంలను స్థాపించి వాటి బలోపేతానికి కృషి చేసినారు. 1969లో తెలంగాణ ఉద్యమము తీవ్ర రూపము దాల్చినప్పుడు తన మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ఏ పదవిని స్వీకరించనని శపథం చేసినారు. తెలంగాణ తొలి దశ మలిదశ పోరాటానికి స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జహీరాబాద్ మునిసిపల్ మాజీ కౌన్సిలర్ రాములు నేత మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తన సొంత ఇల్లు జలదృశ్యము టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావసమయంలో ఇచ్చినారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను మనమందరము ముందుకు తీసుకుని వెళ్లాలని అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను పుస్తకాల్లో పొందుపరచాలని మరియు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతో రాష్ట్రంలో ఒక జిల్లాకు నామకరణం చేయాలని వారు కోరారు.

ఇట్టి కార్యక్రమంలో పద్మ శాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, కార్యదర్శి కర్దాసు మనోహర్ ,కోశాధికారి గడ్డం నాందేవ్, ఒగ్గు విట్టల్, దోమల పండరి, రాములు నేత, బండారి సుదర్శన్, బండారి సుధీర్, సగ్గంవిటల్ , సగ్గం శ్రీనివాస్, జట్ల శివకుమార్, పెగడ శ్రీనివాస్, మరేల్లి వెంకటయ్య, కోస్గిప్రభు, గుండ్ల మల్లయ్య, కొప్పుర లక్ష్మణ్, గాజుల రామలింగం, కర్దాస్ పవన్ కుమార్, మాడిశెట్టి జగదీష్, బిజెపి నాయకులు అప్పం శ్రవణ్ పాల్గొన్నారు.

## మొగుడంపల్లి తహసీల్దార్ కార్యాలయం, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల జూనియర్ కళాశాల తనిఖీ

**- ధరణి సమస్యలు పెండింగ్ పెట్టొద్దు...**
**- ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించాలి**
**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





**జహీరాబాద్ నీలగిరి వార్త 27:**
జహీరాబాద్ డివిజన్ పరిధిలోని మొగుడంపల్లి తహసీల్దార్ కార్యాలయం, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల జూనియర్ కళాశాల ను శుక్రవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయాల్లో ధరణి సమస్యలు పెండింగ్లో ఉండకుండా చూడాల్సిన బాధ్యత ఆయా మండలాల తహసిల్దార్ లది అన్నారు. తమ పరిధిలోని సమస్యలకు తాసిల్దార్లు వెంటనే పరిష్కరించాలన్నారు. ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాలకు తాసిల్దార్ కార్యాలయం నుండి పంపే ఫైల్స్ కు అన్ని ధ్రువపత్రాలు జత చేసి పంపించాలన్నారు. అన్ని తాసిల్దార్ కార్యాలయాలలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి మండల పరిధిలోని సమస్య లు అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మొగుడంపల్లి లోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల జూనియర్ కళాశాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టుతానని తెలిపారు. టీచర్లు చెప్పే పాఠాలు అర్థమవుతున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనాలు పెట్టాలని కిచెన్, డైనింగ్ హాల్ లో పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ట్రైని కలెక్టర్ మనోజ్, ఆర్డీవో రాజు, సంబంధిత శాఖల అధికారులు, గురుకుల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో ఫిజికల్ డైరెక్టర్ మృతి



**జహీరాబాద్ నీలగిరి వార్త 27:**
కోహిర్ మండలంలోని గురుజువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ నర్సింలు క్యాన్సర్ తో మృతి చెందాడు. ఆయన మృతికి ఎంఈఓ జాకీర్ హుస్సేన్, స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ఎంఈఓ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మంచి క్రీడా ఉపాధ్యాయుని కోల్పోయామని చింతించారు.

## శేడి గుట్ట తండాలో భవాని మాత దీక్షలు చేపట్టిన గిరిజనులు



**జహీరాబాద్ నీలగిరి వార్త 27:**
కోహీర్ మండల పరిధిలోని శేడిగుట్ట తండా లో శ్రీ భవాని మాత సేవాలాల్ మహారాజ్ దీక్ష మాల పౌరా దేవి శేఖర్ మహారాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గంలో 54 తాండలలో మొట్టమొదటిసారిగా శేడిగుట్ట తాండలో మాల దీక్ష తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో రవి పూజారి, తాండవాసులు జైపాల్ సింగ్, రాథోడ్ ఫుల్ సింగ్, కార్బరి శ్రీను నాయక్, బానోత్ సుభాష్ నాయక్, నాగు బానోత్, సునీల్ బానోత్, బలభీమ్ భానోత్, లక్ష్మణ్ రాథోడ్, నాందేవ్ రాథోడ్, పరశురాం రాథోడ్, అవీన్ భానోత్, అభిలాష్ రాథోడ్, రామకృష్ణ రాథోడ్, బాలభీమ్ పాల్గొన్నారు.

## మీ ఇష్టం?

వెన్నుపోటు రాజకీయం
తన్నులాటలలోజి
కుమ్ములాటలలోజి
తిరుపతి లడ్డూకు
పరపతేమీ పోలేదు
ఏడుకొండలవాడా!
ఏడుపు గొట్టు వాదులాటలో
రాజకీయమే అరాచకమైంది
మతాన్ని వాడుకుంటారో
గతాన్ని తవ్వుకుంటారో
అరాచకవాదులకే వదిలేస్తున్నాం!?



– కట్టెకోల చిన నరసయ్య
9951260316

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యోద్యమంలోని 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్యానంతరం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ్యునిగా మంత్రిగా ఉపసభాపతిగా సేవలందించారు అలాగే నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొనడమే కాకుండా తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ శేఖర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అంజయ్య అధ్యాపకులు మహేందర్ జయ భరత్ రెడ్డి గోపి మహేందర్ రెడ్డి సంతోష్ దేవయ్య అశోక్ శ్రీనివాసరావు మంగమ్మ అరుణ స్వప్న జ్యోతి దీపిక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.






## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 27):**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్ లోని సాయి సిద్ధార్థ కాలనీలో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులను కాలనీ వాసుల తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు భూగర్భ డ్రైనేజ్ మాన్ హెూల్స్ నిర్మాణం లో కాలనీవాసులకి రాభోవు కాలం లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మాన్ హెూల్ నిర్మాణానికి ఇరువైపులా ఎత్తు పల్లాలను సరిచూసుకొని నిర్మించాలని వారు సూచించారు. ఈ పరిశీలన లో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులు మరియు జలమండలి సిబ్బంది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ పర్యటన ముగించుకుని నేడు నగరానికి మధుయాష్కీ గౌడ్



**ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు27):**
కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన నేపథ్యంలో అక్కడ ముందస్తు ఏర్పాట్లలో భాగంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ కూడా అమెరికా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసినదే. రాహుల్ గాంధీ గారితో కలిసి పలు సభలు, సమావేశాల్లో పాల్గొన్నారు. తన పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకొని తిరిగి నేడు మధుయాష్కీ గౌడ్ నగరానికి వస్తున్న సందర్భంగా వారికి హృదయపూర్వక స్వాగతం.

## ఘనంగా కొండా లక్ష్మణ్ జయంతి





**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 27)**
స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవాలను శుక్రవారం హయత్ నగర్ పద్మశాలి సంఘం ఆద్వర్యంలో హయత్ నగర్ లోని తొర్రూరు రోడ్డు చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పసం నరేందర్ నేత, ప్రధాన కార్యదర్శి రాపల్లి విజయ్ కుమార్ నేత, ఉపాధ్యక్షులు కందగట్ల విఠల్ నేత, వెంకటేశం నేత, హరినాథం నేత, ఎల్లయ్య నేత, సూర్యనారాయణ నేత, రాజేందర్ నేత, జగన్నాథం నేత, యాదయ్య నేత తదితరులు పాల్గొన్నారు.

## "నో బ్యాగ్ డే" ను ఆచరణలో పెట్టండి : ఎంఈఓని విజ్ఞప్తి చేసిన సామెల్ కార్తీక్



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
పిల్లలపై చదువు ఒత్తిడిని తగ్గిస్తూ క్రీడా స్ఫూర్తి, సామజిక మరియు ఆరోగ్య పరమైన శరీర అభివృద్ధి నీ పెంపొందించే దిశగా విద్యాలయాలు కృషి చేయాలి. ఇందుకు కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా జి.ఓ ను జారీ చేసింది. అయినప్పటికీ అనేక స్కూల్ లు పిల్లలను క్రీడలకు, మానసిక విరామానికి దూరం చేస్తూ వారి స్కూల్ బ్రాండింగ్ కోసం పిల్లలపై చదువు ఒత్తిడిని చేస్తున్నారు. పిల్లల భవిష్యతు, మానసిక ఆరోగ్య దృష్ట్యా నియమనిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో విద్యార్థి ఎన్ ఎస్ యు ఐ విభాగం నాయకులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
నేతాజీ నగర్ బిసి ఐక్యవేదిక ఆఫీసులో బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి అంగరంగ వైభవంగా కార్యక్రమం చేయడం జరిగింది ముఖ్యంగా నేతాజీ నగర్ వాసులు మరియు బీసీ ఫెడరేషన్ సభ్యులు బీసీ వేదిక సభ్యులు అభిమానులు హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ కి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ని స్మరించుకుంటూ బాపూజీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న విషయాలు అదే రకంగా 1949లో క్విట్ ఇండియా ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న విషయాలు తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిలో మంత్రి పదవికి కూడా రాజీనామా చేసి తెలంగాణ కోసం త్యాగశీలత గురించి బేరి పేర్కొనడం జరిగింది కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకం చిరస్మరణీయం వారి స్మృతికి మేము ఇదే నివాళులర్పిస్తున్నామని ఆయన చెప్పడం జరిగింది ముఖ్యంగా బీసీల అందరికీ న్యాయం జరగాలంటే మనం ఉద్యమం చేయాలి అదే రకంగా విప్లవ రూపంలో ముందుకెళ్లి మనం పోరాటం చేస్తేనే తప్ప బీసీలకు న్యాయం జరగదు 54 శాతం ఉన్న మన బీసీలకు న్యాయం జరగాలంటే మనం పోరాటం చేయక తప్పదు. అడుక్కుంటే ఎవరు అధికారం ఇయ్యరు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలని బేరి రామచందర్ యాదవ్ పేర్కొన్నారు ఒకవేళ 42 శాతం రిజర్వేషన్ ఇవ్వని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉధృతంగా ఉద్యమం చేపట్టి మడమతిప్పకుండా పోరాటం చేసి బీసీలకు 42% సాధిస్తాం రిజర్వేషన్ సాధిస్తామని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు ఒకవేళ మీరు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వనట్టు ఉంటే మేము ఎన్నికలు జరగనివ్వం అని తెలంగాణ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు ముఖ్యంగా కొండ లక్ష్మణ్ బాపూజీని కొనియాడుతూ ఆయన యొక్క ఆశయాలను సాధించడానికి మనం ఎంతకైనా తెగించి పోరాటం చేద్దామని అదే రకంగా రాష్ట్రవ్యాప్తంగా మనం పాత పది జిల్లాలు ముందుగా మనం పాదయాత్ర ద్వారా గాని ఒకవేళ వీలైతే మనం రథయాత్ర ద్వారా గాని మన యొక్క ఆశయాలను సాధించడానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్దామని రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తమ సందేశంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ని స్మరించుకుంటూ ఆయన యొక్క ఆశయాలను మనము ముందుకు తీసుకెళ్తామని బీసీలకు సామాజిక రాజకీయ సాంఘిక సమానత్వం న్యాయం జరగాలని మనం పోరాటం చేయక తప్పదని చెప్పడం జరిగింది అదేవిధంగా సామాజిక న్యాయం కోసం ఎంతకైనా తెగించి మనం పోరాటం చేద్దామని గ్రామస్థాయి నుండి మండలం జిల్లా మరియు రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాదును కూడా కవర్ చేస్తూ మనం బీసీలు అందరిని ఏకం చేద్దామని ఏకం చేసే కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తన యొక్క అమూల్యమైన సేవలను ఇంకా పెంచి ఐకమత్యం తీసుకొని రావటానికి ప్రయత్నం చేయాలని కోరడం జరిగింది ముఖ్యంగా స్థానిక ఎన్నికలు 42% రిజర్వేషన్ ఇవ్వాలని కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుంది కాబట్టి తమ ఎన్నికల వాగ్దానంలో కూడా చేర్చడం జరిగింది. రేవంత్ రెడ్డి గారు జనగణన చేపట్టి మన 54 శాతం బీసీలకుబీసీలకు 42 శాతం రిజర్వేషన్ బీసీలకు తప్పనిసరి రిజర్వేషన్ కల్పించాలని చెప్పడం జరిగింది ఒకవేళ 42% రిజర్వేషన్ ఇవ్వని పక్షంలో ప్రజలందరూ బీసీలు సంఘాలు ముఖ్యంగా బీసీలందరూ తిరుగుబాటు చేయాలని పిలుపు నివ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పెద్దలందరూ అభి మానులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ జిల్లా అధ్య క్షులు మధు యాదవ్ నేతాజీ నగర్ కాలనీ సైదులు కె నర సింహ యాదవ్, రజక సంఘం రాజు, యువజన సంఘం నాయకులు బాలు, అశోక్, కృష్ణ, రమేష్, రాఘవేంద్ర, సుబ్ర హ్మణ్యం, రామకృష్ణ గౌడ్, అంకమ్మరావు మేస్త్రి సాగర్, దేవేం దర్ ముదిరాజ్, బీసీ సంఘం పెద్దలు యువజన నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన గచ్చిబౌలి కార్పొరేటర్



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి గ్రామంలో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డిఈ విశాలాక్షి మరియు కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు.
ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్‌లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి గ్రామం వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డీఈ విశాలాక్షి,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజు నాయక్, శేఖర్, రంగస్వామి,మురుగ,పల్లపు చంద్రమౌళి, నరసింహ ,చిన్న,విక్రమ్ స్థానిక నేతలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సురేష్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం పిసిసి ప్రతినిధి సత్యం రావు



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు మరియు రంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేష్ నాయక్ అకాల మరణం మరువకముందే వారి తల్లి పరమపదించడం చాలా భాదాకరం ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పిసిసి ప్రతినిధి సత్యం రావు మరియు నియోజకవర్గ నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని , సురేష్ నాయక్ సోదరుడు మాధాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నగేష్ నాయక్ లను పరామర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం రావు మాట్లాడుతూ వారికి జరిగిన నష్టం పూడ్చ లేనిది అని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ మరియు ప్రజా ప్రభుత్వం వారికి తోడుగా ఉంటుందని, తన సహకారం ఎల్లప్పుడూ వారి కుటుంబానికి ఉంటుందని తెలియచేసారు. పార్టీ పెద్దలతో మాట్లాడి తగిన న్యాయం జరిగేట్టు చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వారితో పాటు నియోజకవర్గ సీనియర్ నాయకులు కొండాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మహిపాల్ యాదవ్ , సోషల్ మీడియా కన్వీనర్ దుర్గం శ్రీహరి గౌడ్ , రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జంగ భరత్ గాంధీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ రావు , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నడిమింటి కృష్ణ, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్, అసిఫ్ పటేల్ , థౌసీఫ్ , దుర్గేష్ , ప్రభాకర్ , మైనార్టీ జిల్లా నాయకులు ఖాజా పాషా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రమాదేవి , లక్ష్మి సోమరాజు , మనెమ్మ పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు.

## నేవీ రాడార్ విషయంలో వదంతులు నమ్మవద్దు

**ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసే యత్నం**

**నేవీ రాడార్ అనేది దేశ రక్షణకు సంబంధించినది**

**పర్యావరణం, రేడియేషన్ అంటూ కమ్యూనిష్టుల తప్పుడు ప్రచారం**

**నమ్మవద్దని స్పష్టం చేసిన మేధావులు**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
నేవీ రాడార్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలలో భయాందోళనలు కలిగే వదంతులు సృష్టిస్తున్నారని, కమ్యూనిష్టుల తప్పుడు ప్రచారం నమ్మవద్దని మేదావుల సమావేశంలో పేర్కొన్నారు. గురువారం వికారాబాద్ లో నిర్వహించిన సమావేశంలో పలువురు వివిద రంగాలకు చెందిన విద్యావేత్తలు, రిటైర్డ్ ఉద్యోగులు, నాయకులు, విద్యార్థులు, జర్నలిస్టులు పాల్గొని తీర్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఏ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు వచ్చినా, దానిని అడ్డుకునేందుకు కమ్యూనిష్టులు ముందుంటారని ఆరోపించారు. నేవీ రాడార్ అనేది దేశ రక్షణకు సంబందించినదని, దానికి దేశంలో ఎక్కడ ఏ భూమి కావాలన్నా భారత పౌరులు భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటారని చెప్పారు. రెండు సంవత్సరాల పూర్వమే నేవీ రాడార్ అనే ప్రక్రియ మొదలై, అన్ని పార్టీలు, స్థానిక ప్రజలు అక్కడి ధామగుండం ఆలయ భక్తులు, పూజారి రాడార్‌కు సహకరించేందుకు సిద్దమయ్యారని చెప్పారు. ఇప్పుడు రాడార్ పనులు ప్రారంబించే ముందు కమ్యూనిస్టు నాయకులు తలదూర్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నేవీ అధికారులకు, సైంటిస్టులకు తెలియని కొత్త కొత్త అబద్ధపు విషయాలు ప్రజలలోకి చొప్పించేందుకు యత్నిస్తున్నారని అరోపించారు. నేవీ రాడార్ వల్ల పర్యావరణం దెబ్బతింటుందని, చెట్లు నరికేస్తారని, వరదలు వస్తాయని, రేడియేషన్ వచ్చి ప్రజలు రోగాల భారిన పడతారనే అటువంటి అబద్దాలను ప్రజలకు చెప్పి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఎవ్వరు ఇలాంటి వదంతులు నమ్మకూడని సూచించారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి



**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**
మల్కాజ్గిరి బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలోలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిలి ఉత్సవాలను ఓల్డ్ సఫిల్గుడా బీసీ భవన్ లో బాపూజీ నివాళులు అర్పించి ఆయన తెలంగాణ కోసం చేసిన త్యాగాలను స్మరించుకొని ఆయన ఆశయాలను భవిష్యత్తులో తరాలవారికి తెలిసే విధంగా పనిచేయాలని మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మశాలి కుల బాంధవుడు పిట్టల శ్రీనివాస్ సీనియర్ నాయకులు బత్తిని నరసింహ గౌడ్ సంపతు గోపాలు బాలరాజు సుధాకరు వంశీ నేత నరేందర్ పిట్టల నాగరాజ్ మంద భాస్కర్ దశరధినేత వెంకటేష్ నేత ఆంజనేయులు సాంబరాజు సత్యనారాయణ అజీజ్ పాషా బీసీ నాయకులు అందరూ కూడా పాల్గొని ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఘనంగా నివాళులు అర్పించారు.

## జోనల్ కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో**
శేరిలింగంపల్లి లోగల జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ , మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి తో మర్యాద పూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని తదితర డివిజన్ లలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అందుకు జోనల్ కమీషనర్ సానుకూలంగా స్పందించి పనులు పూర్తయ్యేలా కృషిచేస్తాననిహామీఇచ్చినట్లు తెలిపారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన యువ వైశ్య నాయకులు



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఈరోజు మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన యువవైశ్య నాయకులు కంచర్ల శ్రీనివాస్ గుప్తా ,ముప్పిడి హరి నారాయణ గుప్త , మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మారెడ్డి రజిత వెంకట్రాంరెడ్డి ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. వీరికి కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ముత్యపు సుదర్శన్ గుప్తా, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ఎంసాని సుధాకర్ గుప్తా ఎల్లారెడ్డి వైశ్య సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఉమ్మడి డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు





దేవరకొండ నీలగిరి వార్త

క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం తో పాటు మానసిక పరివర్తన పెంపొందించుకోవచ్చని దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. డివిజన్ స్థాయి స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ క్రీడా పోటీలు చింతపల్లి మండలం కురుమేడ్ లో జరిగాయి. ఈ పోటీలలో దేవరకొండ పట్టణం కి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థినీ కోకో కబాడీ వాలీబాల్ అండర్ 14-17 లో ఉమ్మడి డివిజన్ స్థాయిలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్ ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ పీఈటీలకు సైతం శుభాకాంక్షలు తెలియజేశారు విజేతలుగా నిలిచిన విద్యార్థినిలు అండర్ 14 కబడ్డీ విద్యార్థినిలు ఉదయపాన, రూబీ ,అక్షర, అండర్ 14 బాయ్స్ కబ్బడి స్టాలిన్ రాధాకృష్ణ ,శరత్, అరుణ్, అండర్ 17 బాలికల కబడ్డీ పూజ, అక్షర, దివ్యశ్రీ, అండర్ 17 బాలుర కబాడీ శివరామరాజు ,కోకో ,లక్ష్మి తన్మై, వాలీబాల్ సిద్దు, తరుణ్, లు ఎన్నికైనట్లు తెలిపారు . పిఈటి రజిత ,రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో స్వచ్ఛభారత్

**దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్**

**నెహ్రూ యువ కేంద్రము నల్గొండ సంయుక్తంగా స్వచ్ఛభారత్**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గర్ల్స్ జూనియర్ కాలేజీ కొత్త బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించి, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.వి.టి ,సభ్యులు, విద్యార్థులు, నెహ్రూ యువ కేంద్రం యూత్ ఆఫీసర్ %దీ% ప్రవీణ్ సింగ్, కొండా నాయక్, విద్యార్థి సంఘం నాయకులు కలసి ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, బస్టాండు ఆవరణలో ఉన్న ప్లాస్టిక్ సంచులను బాటిల్స్ ఇతర ప్లాస్టిక్ కవర్లు ఎరి వేయడం జరిగింది. అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల పర్యావరణ వ్యవస్థ నాశనం అవుతుందని, సున్నితమైన పర్యావరణ వ్యవస్థలకు అంతరాయం కలుగుతుందని, పర్యావరణం కలుషితమవుతుందని, నీరు గాలి భూమి కలుషితం అవుతుందని, మూగజీవాలు ప్లాస్టిక్ తినడం వల్ల ప్రాణాలు కోల్పోతాయని కాబట్టి ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ని నిషేధించాలని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, తాళ్ల సురేష్, లీగల్ అడ్వైజర్ ఉమామహేష్, వల్లమళ్ల ఆంజనేయులు, సతీష్ గౌడ్, వంగూరు వెంకటేశ్వర్లు, డాన్స్ మాస్టర్ జగన్, గర్ల్స్ జూనియర్ కాలేజీ విద్యార్థినీలు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు

**రెండు ప్యానెల్లా నామినేషన్స్**

**ఈనెల 29 ప్రచారం 30న ఎన్నికలు**

**నామినేషన్లు స్వీకరించిన ఎన్నికల నిర్వహణ కమిటీ**

**అధ్యక్షులుగా కానుగా ఆంజనేయులు పోటీ**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శుక్రవారం స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్ లో ఎన్నికల నిర్వహణ అధికారులు పోటీ చేసే ప్యానల్స్ నుండి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. పోటీలో రెండు నామినేషన్లు స్వీకరించబడ్డాయి ఎన్నికల నిర్వహణ అధికారులు తెలిపారు. .అధ్యక్షులుగా కానుగుల ఆంజనేయులు కార్యదర్శిగా పులిజాల భాస్కర్, కోశాధికారిగా దాచేపల్లి ఆంజనేయులు , రెండవ ప్యానల్ అధ్యక్షులుగా ముంతా మల్లేష్ , కార్యదర్శులు హరిబాబు కోశాధికారిగా శివ రేపు సుకూర్నిటి విత్ డ్రా ఈనెల 29 ,30 ప్రచారం ఒకటవ తారీకు వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు ఎలక్షన్ నిర్వహించబడును తగానంతరం ప్రమాణ స్వీకారం నిర్వహించబడును.

# వెంకటరమణ హెూల్ సేల్ జువెలర్స్ పేరుతో దగా

**గల మెత్తిన దేవరకొండ స్వర్ణకార సంఘం**

**దేవరకొండ ఎమ్మెల్యేకు బాలు నాయక్, తాసిల్దార్ కు వినతి పత్రం**

**స్పందించిన ఎమ్మెల్యే బాలు నాయ డీఎస్పీకి మున్సిపల్ చైర్మన్కు ఆదేశాలు**

**తొలగించిన ఫ్లెక్సీలు తొలగించి జువెలరీ సేల్స్ నిర్వహించకుండా చర్యలు**

**ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేసిన దేవరకొండ స్వర్ణకార సంఘం**

**స్వర్ణకారుల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తున్న వన్డే ఓన్లీ అంటూ హెూల్ సేల్ జువెలర్స్**

**బంగారం ఎంత కొంటే వెండి అంత ఉచితం అంతా బోగస్**

**ఐక్యత చాటిన స్వర్ణకారులు**

**స్వర్ణకార సంఘం అధ్యక్ష కోశాధికారులను అభినందించిన స్వర్ణకారులు**

**ఆఫర్స్ చూసి మోసపోవద్దు అంటున్న స్వర్ణకారులు**

**స్వర్ణకారుల విజయం గా పరిగణించాల్సిన సందర్భం**



దేవరకొండ నీలగిరి వార్త




దేవరకొండ పట్టణంలో గత రెండు రోజులుగా శ్రీ వెంకట రమణ హెూల్ సేల్ జువెలర్స్ అంటూ దేవరకొండ పట్టణంతో పాటు చింతపల్లి మండలం మాల్ కొండమల్లేపల్లి సైతం ఫ్లెక్సీలు వెలిశాయి. స్వర్ణకారుల పొట్ట కొట్టే విధంగా కార్పొరేట్ చెందిన జ్యువెలర్స్ ఎగ్జిబిషన్ సేల్స్ అంటూ ఏర్పాటైన జ్యువెలర్స్ ఫ్లెక్సీలు ఈనెల 29 ఆదివారం పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు చేశారు. 10 గ్రాముల బంగారం చెల్లించి 9.6 ఆభరణాలు ఇస్తే ఇలాంటి తరుగు మేకింగ్ చార్జి జీఎస్టీ లేకుండా ఎంత బంగారం కొంటే అంత వెండి ఉచితం అంటూ ప్రచార పోస్టర్స్ ను ఏర్పాటు చేశారు విషయాన్ని తెలుసుకున్న దేవరకొండ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు సిరిగిద్దే విఠలాచారి, కోశాధికారి కూరెళ్ళ కృష్ణమాచారి, సంఘం సభ్యులతో కలిసి తమ వృత్తికే నష్టం వాటిల్లే విధంగా జరుగుతున్న పెద్ద మోసాన్ని అరికట్టాలని కోరుతూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శుక్రవారం కలిసి వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డీఎస్పీ గిరిబాబు తో మాట్లాడి స్వర్ణకారుల పొట్ట కొట్టే విధంగా జరుగుతున్న జువెలర్స్ ఎగ్జిబిషన్ సేల్స్ ని అరికట్టాలని కోరారు. డిఎస్పీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ కు ఆదేశించడంతో ఫ్లెక్సీలను తొలగించి ఫంక్షన్ హాల్ అనుమతులను ఇవ్వకుండా చర్యలు చేపట్టారు ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం అధ్యక్షులు సిరిగిదే విఠలాచారి కోశాధికారి కూరెళ్ల కృష్ణమాచారి ఎమ్మెల్యేకు డిఎస్పీకి మున్సిపల్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక తహసీల్దార్ కు వినతి పత్రం అందించి తమ వృత్తికి మోసం జరుగుతున్న అక్రమ వ్యాపారులపై చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందించారు. తమతో పాటు సంఘ సభ్యులు సైతం సహకరించడం పట్ల స్వర్ణకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి

**చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు**

**అర్పించిన పద్మశాలి సంఘం నాయకులు**

**తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ కెరటం కొండ లక్ష్మణ్ బాబుజి**

**తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ**

**నేటి రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడు కొండ లక్ష్మణ్**

**చేనేత సహకార సంఘాల ఏర్పాటులో కీలక భూమిక**

**పద్మశాలి సమాజానికి ఆదర్శం**



**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలు**

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ ఏర్పాటు కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన గొప్ప ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాబుజీ అని దేవరకొండ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఇడం చంద్రమౌళి అన్నారు. కొండ లక్ష్మణ్ బాబుజి 109వ జయంతి పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని చేనేత సహకార సంఘం భవనం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం నిజం సంస్థానంలో సుదీర్ఘకాలం కొనసాగిన సంగ్రామంలో జనానికి అండగాని ఇచ్చారని తెలిపారు. జై తెలంగాణ నినాదం కోసం ఆయన తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని తెలిపారు. సామాజిక వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి తెలంగాణకులో సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ కలలను సాకారం చేయడం కోసం కృషి చేసిన మహనీయుడు అని తెలిపారు. రెండు దాకాలుగా మంత్రిగా డిప్యూటీ స్పీకర్గా సేవలందించి ముల్కీ ఉద్యమం నుండి మొన్నటి తెలంగాణ ఉద్యమం దాకా ముందు నడిపిన మహనీయుడు కొండ లక్ష్మణ్ బాబుజి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య, మార్కండేయ స్వామి దేవాలయం గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు, గాజుల రాజేష్, ముసిని అంజన్ కుమార్, చేనేత సహకార సంఘం మేనేజర్ పులిజాల శ్రీనివాసులు, మార్కండేయ స్వామి దేవాలయం కోశాధికారి చేరిపెల్లి ఎల్లయ్య, మాకం చంద్రమౌళి, పున్న భవనా ఋషి,మసన గిరి ,వనం శ్రీనివాసులు ( వైభవ్) కుక్కుడాల సత్యనారాయణ వనం జగదీశ్వర్, పాల్గొన్నారు.

## దేవరకొండ ఖిల్లా పర్యట కేంద్రంగా గుర్తింపు తీసుకువస్తా



**దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్**

**ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

చారిత్రక, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ విలువలపై ప్రపంచ వ్యాప్తంగా సమాజంలో అవగాహన కల్పించడానికి జరుపుకుంటున్న 'ప్రపంచ పర్యాటక దినోత్సవానికి పురస్కరించుకొని నేడు దేవరకొండ పట్టణ పరిధిలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో దేవరకొండ ఖిల్లా (దుర్గం) వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి,దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలకు'ప్రపంచ పర్యాటక దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో యూనివర్స్ ఫర్హాన్ , ఆర్డీవో శ్రీరాములు,డీఎస్పీ గిరిబాబు, మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ శిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీ జాని యాదవ్, మాజి జెడ్పీటిసి అరుణ సురేష్ గౌడ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, సిరందాస్, దేవేందర్ నాయక్,కృష్ణయ్య, కౌన్సిలర్లు జయ ప్రకాష్,చిత్రం ప్రదీప్,పున్నబోయినా సైదులు,నేతల శ్రీను, కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, యువజన విభాగ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ మాసం

**దేవరకొండ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో హెచ్ బి టెస్టులు**

**బాలికలు పౌష్టిక ఆహార పదార్థాలు తీసుకోవాలి**

**హెచ్ బి టెస్ట్ లు నిర్వహించిన సిడిపిఓ చంద్రకళ**





దేవరకొండ నీలగిరి వార్త

బాలికలు ఆహార అలవాట్లలో పోషక పదార్థాలతో కూడిన భోజనాన్ని తీసుకునే విధంగా చూసుకోవాలని దేవరకొండ ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ అన్నారు. పోషణ మాసంలో భాగంగా దేవరకొండ పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో శుక్రవారం దేవరకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలోని 8, 9, 10 ,తరగతి చదువుతున్న విద్యార్థులకు హెచ్ బి టెస్టులను వైద్యాధికారులచే నిర్వ హించారు. ఈ సందర్భంగా బాలికలను ఉద్దేశించి సిడిపిఓ ఏసీడీపీఓ లు మాట్లాడుతూ హెచ్ బి తక్కువగా ఉన్న విద్యార్థినిలు ప్రతిరోజు భోజనంలో చిరుధాన్యాలు ఆకుకూరలు పండ్లు ఉండేటట్టుగా భోజనాన్ని తీసుకోవాలని సూచించారు. మంచి ఆహార పదార్థాలతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ఉండే విధంగా చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. బాల్య వివాహాల వల్లే కలిగే నష్టాలు బాలికలకు వివరించారు .ఈ సందర్భంగా ఐసిడిఎస్ అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని బాలికల పరిరక్షణతో పాటు గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ప్రతి బాలింత ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసాదం అయ్యే విధంగా ఆశా వర్కర్లు చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేపాక దేవరకొండ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, హెల్త్ హెచ్ఈఓ గురు స్వామి, ఏఎన్ఎం, భవాని, ఆశాలు డి. లక్ష్మి, బి .లక్ష్మి ,జె .సుమలత, జి. అలివేలు ,హెల్త్ సూపర్వైజర్ మెల్ లింగయ్య ,ప్రోగ్రాం అభినయ్ బీసీ, అంతయ్య పిటి జయ, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత స్వీకరణ





నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 27:

మండల నూతన ఎంఈఓ గా కె. మల్లికార్జున రావు శుక్రవారం బాధ్యత స్వీకరించారు మండలంలోని జడ్పీహెచ్ఎస్ పసునూరు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశారు గతంలో పనిచేసిన ఎంఈఓ ఇ.గురువారావు చౌటుప్పల్ కు బదిలయ్యారు పిఆర్ టి యు, యు టి ఎఫ్. మండల శాఖ పక్షాన పూలమాలవేసి శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ మండల బాధ్యులు జింకల సత్యనారాయణ దీవంత సంపత్ పల్లెటి వెంకటయ్య పిఆర్టియు మండల అధ్యక్షులు రఘువర్ధన్ రావుప్రధాన కార్యదర్శి బాలాజీ ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జన్మదిన వేడుకలు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 27

మునగాల: మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ,స్వాతంత్ర సమర యోధుడు,మాజీ మంత్రివర్యులు,న్యాయవాది, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రఏర్పాటు తొలి,మలిదశ నిస్వార్థ ఉద్యమకారుడు,స్వాతంత్ర సమరయోధుడు,తెలంగాణరాష్ట్ర తొలి మలిదశ ఉద్యమంలో తమ చివరి రక్తబొట్టు వరకు పోరాటం చేసిన మహా గొప్పనాయకుడని, అన్నారు,ఈకార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, పంచాయతీ కార్యదర్శి జొన్నలగడ్డ సుధాకర్,వివిధగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ బాపూజీ పేరు జిల్లాకు పెట్టాలి

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





గట్టుప్పల్ ,నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 27:
బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ తొలి దశ ఉద్యమ నేత ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు రాష్ట్రంలో ఏదో ఒక జిల్లాకు పెట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గం లోని గట్టుపల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం 109వ,జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఆవిష్కరించి బాపూజీకి ఘన నివాళులర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నామని జగన్నాథం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు.కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్రం రాకముందే కాదు.. వచ్చిన తర్వాత కూడా తెలంగాణ ఉద్యమంలో పోరాడిన మహెూన్నతవ్యక్తియని,తెలంగాణ కోసం పదవి త్యాగం చేసి, పార్టీలకు అతీతంగా పోరాటం చేశారని అన్నారు.2009 లో, తెలంగాణ ఎంపీల మందరం ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమంలో పోరాడుతున్న సమయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ ఎంతో ప్రోత్సహించేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన మన మధ్య లేకపోయినా..ఆలోచనలు ఆశయాలు మనం కాపాడుకోవాలని అన్నారు. చేనేత కార్మికులు వారి నైపుణ్యంతో ప్రపంచ స్థాయిలో ఆకట్టుకున్నారని, మన నియోజకవర్గంలో అలాంటివాళ్లు చాలామంది ఉన్నారని అన్నారు. చేనేత సమస్యల పట్ల ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని, వారు తయారు చేసిన చేనేత వస్త్రాలను సంఘాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసేలా కళ్యాణ లక్ష్మి పథకంలో చేనేత చీర అందే విధంగా ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జీవితం– ఆదర్శ0 అనే చరిత్ర పుస్తకాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, మాజీ ఎంపీపీ అవ్వారి గీతా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఈడం రోజా, మాజీ ఎంపీటీసీ చెరుపల్లి భాస్కర్, మాజీ జెడ్పిటిసి నామని గోపాల్, చౌటుప్పల్ మాజీ ఎంపీపీ చిక్కా నరసింహ, నామని బుచ్చయ్య, చెరుపెల్లి సత్తయ్య, నామని దత్తాత్రి, గుర్రం సత్తయ్య, యువజన విభాగం అధ్యక్షులు పున్న కిషోర్, గౌరవాధ్యక్షులు చెరుపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటేశం, కర్నాటి వెంకటేశం, కొంగరి నరహరి, నారని జగన్, పున్న చంద్రశేఖర్, గణేష్, నరేందర్, శివశంకర్, రాఘవేంద్ర, రామలింగం, రాము, సురేష్, మల్లేష్, స్వామి, రమేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి కుటుంబ సభ్యులకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగం

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





దేవరకొండ నీలగిరి వార్త
చింతపల్లి మండల పరిధిలోని పాలెం తండా గ్రామానికి చెందిన నేనావత్ సూర్య నాయక్ గత సంవత్సరం మరణించడంతో పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఇచ్చిన మాట ప్రకారం వారి కుటుంబ సభ్యులకు 3 –%శీశీ% ఎకరాల భూమిని కేటాయిస్తూ పట్టా పత్రాన్ని మరియు వారి కుమారుడికి అవుట్సోర్సింగ్ ఉద్యోగిగా నియామక పత్రాన్ని అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శుక్రవారం ఆర్డిఓ కార్యాలయంలో బాధితులకు భూమి పత్రాలను అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబంలో మరణించిన లోటు తీర్చలేనిదని అన్నారు. ప్రభుత్వ పరంగా వారిని ఆదుకోవాలని నిర్ణయం తీసుకొనివారికి అండగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, డి.ఎస్.పి గిరిబాబు, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ జడ్పీటీసీ హరి నాయక్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జన్మదిన వేడుకలు

### జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాపూజికి నివాళులు అర్పించిన పలువురు నాయకులు



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:–
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్డులో వున్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద స్వాతంత్ర సమరయోధుడు, మాజీ మంత్రివర్యులు, న్యాయవాది, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలి,మలిదశ నిస్వార్థ ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముందుగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, బీసీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి చలమల్ల నర్సింహులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర తొలి దేశం మలి దశ ఉద్యమంలో తమ చివరి రక్తబొట్టు వరకు పోరాటం చేసిన మహా గొప్ప నాయకుడని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై, హక్కులకై నిరంతరం పోరాటాలు చేసి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో తన 95వ ఏట చలికాలం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్షలు చేయడం జరిగిందని, అంతేకాకుండా తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మొట్టమొదటి నాయకుడని అన్నారు. మలి దశ ఉద్యమంలో హైదరాబాదులోని జలదృశ్యం వద్ద ఉన్న తన సొంత ఇంటిని టిఆర్ఎస్ పార్టీకి ఉచితంగా ఇచ్చారని, తొలి దశ ఉద్యమంలో అరెస్టు అయిన నాయకులకు కార్యకర్తలకు కోర్టులో ఉచితంగా వాదించి వారికి బెల్ ఇప్పించి జైలు నుండి విడిపించిన మహా నిస్వార్థ పోరాటల నాయకుడని కొనియాడారు. తన జీవితాన్ని మొత్తం తెలంగాణ యావత్ ప్రజలకే అంకితం చేసినాడని, వారిని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని, వారు తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని, వారిని స్మరించుకోవలసిన బాధ్యత తెలంగాణ ప్రజల అందరిపై ఉందని అన్నారు. వారి జీవిత చరిత్రను భావితరాలకు తెలియడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాలు గా చేర్చాలని డిమాండ్ చేశారు వారి ఆశయ సాధన కొరకు పాటుపడాలని సూర్యాపేటలో వారి విగ్రహ ప్రతిష్టాపనకు స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పెండం కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్, పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి యలగందుల సుదర్శన్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్,తెలంగాణ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ కుంట్ల ధర్మార్జున్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హస్సేన్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పట్ల శ్రీరాములు, పోపా జిల్లా అధ్యక్షులు మిరియాల గోపాల కృష్ణ, రిటైర్డ్ ప్రొఫెసర్ ఈపూరి సుదర్శన్, పద్మశాలి సంఘం మహిళ అధ్యక్షురాలు కనుకుంట్ల శారదా దేవి, చిదిరాల శోభరాణి, యూత్ జిల్లా అధ్యక్షులు మిట్ట కోల యుగంధర్, రజక ఎస్సీ సాధన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య, బీసీ నాయకులు తన్నీరు వాసుదేవ్, దాసరి వెంకన్న యాదవ్, సముద్రాల రాంబాబు, పున్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం వద్ద అందోళన చేసిన 42,30, 43 వార్డుల పేదలు

### యాబై ఏళ్ల నుండి నివాసం వుంటున్న నివాస గృహాలు ఎలా కూలుస్తారు
### 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ నాగార్జున, 30 వ వార్డు కౌన్సిలర్ పల్స మహాలక్ష్మి మల్సూరు, 43 వ వార్డుకు చెందిన కో ఆప్షన్ సభ్యులు బత్తుల జాన్సి రమేష్ లు





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:–
ఎఫ్ టిఎల్, బఫర్ జోన్ పేర్లతో పేదల ఇళ్లు కూల్చవద్దని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని 42,30,43 వార్డులకు చెందిన పేద ప్రజలు వేలాది మందిగా తరలివచ్చి గురువారం నాడు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ నాగార్జున, 30 వ వార్డు కౌన్సిలర్ పల్స మహాలక్ష్మి మల్సూర్, 43 వ వార్డుకు చెందిన కో ఆప్షన్ సభ్యులు బత్తుల జాన్సి రమేష్ లు మాట్లాడుతూ గత యాబై ఏళ్ల నుండి పేదలు సద్దల చెరువు పరిసర ప్రాంతంలో పక్కా ఇళు కట్టుకుని జీవిస్తున్నారని, వారు ఇంటి పన్ను, నల్లా బిల్లులు చెల్లిస్తున్నారని, వారంతా కూలి పని చేసుకుని జీవించే పేదలని అన్నారు. కూలి డబ్బులతో కుటుంబ పోషణ చేస్తూ స్వంత ఇంటి నిర్మాణం చేసుకుని వారి పిల్లల వివాహాలు అదే ఇంటిలో చేసుకుని, మనవళ్లు, మనవరాళ్లతో కలిసి జీవిస్తున్నారని, అటువంటి పేదల ఇళ్ల వద్ద ఎఫ్ టి ఎల్ , బఫర్ జోన్ ల పేరుతో అధికారులు సర్వేలు చేయడంతో పేదలు భయంతో వణికిపోతున్నారని అన్నారు. యాబై ఏళ్ల నుండి జీవిస్తున్న పేదల ఇళ్లు కూల్చవద్దని కోరుతూ అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో గురువారం నాడు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు 42,30,43 కు చెందిన కౌన్సిలర్ లు మరియు నాయకులు వినతిపత్రం అందజేసినారు. సద్దల చెరువు పక్కన మూడు ప్రభుత్వ పాఠశాలలు, పార్క్, కమ్యూనిటీ హాల్ , హాస్టల్ భవనాలు వున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీర్ అక్బర్, సట్టు శంకర్, చంచల శేఖర్, గిరగాని లింగయ్య, గాలి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్లకు మంచినీటి సరఫరాలో రెండవ రోజు శిక్షణ

### సమస్యలను అధిగమించి త్వరితగతిన పనులు చేపట్టేందుకు సన్నద్ధం కావాలి
### నీటి సరఫరా ఎదురయ్యే సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి
### మండల స్థాయికి చేరేలోపు పనులు పూర్తి చేయాలి
### నీటి సరఫరాలో ఆటంకం ఎదుర్కోవద్దు
### నలగొండ జెడ్పిసిఈఓ ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి





దేవరకొండ నీలగిరి వార్త
గ్రామీణ మంచినీటి వ్యవస్థ సరఫరా టెక్నికల్ గా అవగాహనతో మల్టీపర్పస్ వర్కర్స్ పనిచేయాలని జిల్లా పరిషత్ సీఈవో ఎన్ . ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు దేవర కొండ ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రెండు రోజులుగా గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి సరఫరా పైప్ లైన్లు గేటు వాళ్లు అత్యవసర పరిస్థితుల్లో మరమ్మతులు చేయడానికి పూర్తి అవగాహన నాలెడ్జిని కలిగి ఉండాలని ఆయన తెలిపారు. చిన్న చిన్న సమస్యలు ఏర్పడినప్పుడు వాటిని మండల స్థాయి అధికారులకు చేరవేసేలోపు సమస్యలను అధిగమించి పూర్తి అవగాహన కలిగి రిపేర్లను చేసే విధంగా సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మంచినీటి వ్యవస్థ అత్యంత ప్రాధాన్యతో కూడుకున్నదని ప్రభుత్వం సైతం మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరాను కొనసాగిస్తున్నందున బాధ్యతాయుతంగా ప్రజలకు మంచినీరు అందించే బాధ్యతను గుర్తిరిగి సరఫరా లో ఎదురయ్యేటువంటి అడ్డంకులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సన్నద్ధం కావాలని ఆయన తెలిపారు. గ్రామాలలో ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరును అందించడం కోసం గ్రామస్థాయి మల్టీ పర్పస్ వర్కర్లు కృషి ఎంతో ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో టీ నీలిమ , మిషన్ భగీరథ ఏడి. నగేష్ సూపర్డెంట్ జాబ్విక్టరీజాబ్ పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 27
మునగాల: మండలకేంద్రంలోని స్థానికతహసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు మాట్లాడుతూ, తెలంగాణ సాధనకోసం తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవిని త్యాగం చేసి తెలంగాణ ప్రాంత ఆత్మగౌరాన్ని నిలబెట్టిన మహనీయుడన్నారు.బాపూజీ తన జీవిత కాలమంతా బడుగు బలహీనవవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డాడన్నారు.బాపూజీ స్ఫూర్తితో సామాజిక న్యాయపోరాటానికి బాటలువేయాలనివారుకోరారు, ఈకార్యక్రమంలో, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాపరాజు రామారావు, సీనియర్ నాయకులు స్వప్న, ఇతర కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికఆహారంపై అవగాహన కార్యక్రమం

### అన్నప్రాసన, మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహణ





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 27
మునగాల: మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామంలో మాధవరం సెక్టర్ వైజ్గా సామూహిక సీమంతాలు, అన్నప్రాసనం,అక్షరాభ్యాసం, కార్యక్రమాల్ని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా గర్భిణిలకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించడంతోపాటు, తగు జాగ్రత్తలు సూచించారు, సెక్టార్లో ఉన్న టీచర్స్ అందరూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలను తయారు చేసుకొనుటకు పై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, సిడిపిఓ పారిజాతం, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, గ్రామపంచాయతీకార్యదర్శి ఉదయ్, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ ఫరీద్, పిహెచ్సి డాక్టర్ వైష్ణవి,రామకృష్ణ, స్థానిక టీచర్స్ సృజనరాణి, జయమ్మ,కరుణ, ఆయాలు,మరియు సెక్టర్ టీచర్స్ పాల్గొన్నారు.

## బీబీపేట్ మండలంలో మరొక బ్యాంకును ప్రారంభించాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం లో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. యూనియన్ బ్యాంక్ తెలంగాణ బ్యాంక్ సొసైటీ బ్యాంక్ కూడా ఉన్న యూనియన్ బ్యాంకు లో గత 40 సంవత్సరాల నుండి యూనియన్ బ్యాంకు లో ఖాతాలు ఉన్నందున అందులో ఎక్కువ మంది క్రాప్ లోన్లు గోల్డ్ లోన్ తీసుకొని ప్రభుత్వం రుణమాఫీ కొంతమందికి అయినందున కొంతమందికి కాకపోవడంతో రోజు యూనియన్ బ్యాంకు చుట్టూ తిరగడం వల్ల మీద ఖాతాదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా బిబిపేట మండలంలో మరొక బ్యాంకు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. బిబిపేట మండలంలో తొమ్మిది గ్రామాల ప్రజలు యూనియన్ బ్యాంకు లో ఖాతాలు ఎక్కువ ఉన్నందున ఏ సమస్య కూడా పరిష్కారం కావట్లేదు ఎందుకంటే వేల ఖాతాలు యూనియన్ బ్యాంకు లో ఉన్నాయి కావున ఇంకో బ్యాంకు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలు భయాందోళనకు గురి కావొద్దు

### హైడ్రాకు ఆక్రమణదారులు, బడా బాబులు భయపడాలి సామాన్య ప్రజలు కాదు
### ప్రజా ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను తొలగిస్తుంది కొత్త ఇబ్బందులు తీసుకురాదు
### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:–
తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల ఇబ్బందులు తొలగిస్తుంది తప్ప కొత్త ఇబ్బందులు తీసుకురాదని హైడ్రా పట్ల ప్రజలు ధైర్యంగా ఉండాలని వదంతులు నమ్మవద్దని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో ఉన్న భూములను కాపాడి చెరువు విస్తీర్ణాన్ని పెంచేందుకు తీసుకువచ్చిన హైడ్రా బడా బాబులు, అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుందన్నారు. హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాల్లో కూల్చివేసిన భవనాలు అక్రమ కట్టడాలు అన్ని ఎఫ్టిఎల్, బఫర్ జోన్ల పరిధిలో ఉన్నవే అన్నారు. చెరువు భూములను ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్న అక్రమార్కులు భయపడాలి తప్ప సామాన్య ప్రజలకు హైడ్రా ఏలాంటి హాని తలపెట్టదన్నారు. కొందరు అక్రమార్కులు ప్రజలకు లేని పోనివి చెప్పి వారిని ఆందోళనకు గురి చేస్తున్నారని ప్రజలు వదంతులు నమ్మవద్దన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు అప్పులు చేసి బ్యాంకు రుణాలు తీసుకొని ప్లాట్లు కొనుగోలు చేసి కట్టుకున్న విషయం ప్రభుత్వానికి తెలుసని, ప్రభుత్వం వారిని రోడ్డున పడేసే ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో చేయదని అన్నారు.

## పార్క్ పరిసరాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు..



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో సింగరేణి ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ గజర్ల దేవేందర్ భాగస్వామ్యంతో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు ప్రవాహంల సాగుతున్నాయి. శుక్రవారం స్థానిక సింగరేణి అంబేద్కర్ పచ్చని వనంలో చెత్తను తొలగించి పరిసరాలను గజర్ల దేవేందర్ ఇతర అధికారులు సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0లో భాగంగా పని స్థలాలు, పరిసరాలు, కార్యాలయాలు, పరిశుభ్రత కాలనీలలో సుందరీకరణ మొదలైన కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, డీజీఎం సివిల్ శ్రీనివాసులు, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, క్వాలిటీ ఆఫీసర్ ప్రదీప్, సివిక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులతో ప్రముఖ మానసిక వైద్యుడు సునీల్






నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లాలోని కాసిపెట్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో శుక్రవారం టేలి మానస్ కార్యక్రమాని మానసిక వైద్యనిపుణులు సునీల్ కుమార్ నిర్వహించారు. మెంటల్ హెల్త్ అవేర్నెస్ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎన్.శంకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డా సునిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడానికి ముందుకు వెళ్లే మార్గాన్ని నిర్దేశించారు. ప్రతినిత్యం లక్ష్యాలను చేరుకోవడానికి వాటికి సంబందించిన పుస్తకాలు, సేకరించుకొని సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. విద్యార్థి దశలో ప్రవర్తనలో మార్పు, ఆలోచన విదానంలో మార్పు ఉండాలని సూచించారు. మంచి కళలను అభిరుచులను, లక్ష్మాలను ఏర్పరచుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మానసిక వైద్య నిపుణులు చెప్పిన అంశాలు దృష్టిలో ఉంచుకొని తప్పకుండా వాటిని పాటిస్తే ఏదైనా సాధించగలరని విద్యార్థులకు తెలియజేశారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కామారెడ్డి బస్ స్టాండ్ సమీపంలోని ఆయన విగ్రహానికి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి చందర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ సుజాత, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌కు తరలిన కళాకారులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి





తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 6వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కళాకారుల ఉద్యమకారుల ఆత్మీయ గణ సన్మాన కార్యక్రమం హరిహర కళాభవన్ సికింద్రాబాద్ కు 27 వ రోజున వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాలలోని కళాకారులు కవులు రచయితలు కళాబృందాలు కళాకారిణిలు 8 మండలాల నుండి 220 మంది కళాకారులు తరలి వెళ్లారని తెలంగాణ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యె ల్ల పోశెట్టి తెలియజేశారు కళాబృందాల కళాకారుల కళా ప్రదర్శన అనంతరం కళాకారులకు ఘన సత్కారంతో పాటు ప్రశాంశ పత్రం అందజేయబడును తెలిపారు తరలి వెళ్లుచున్న జిల్లా సమైక్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు కళా సంస్థ సలహాదారులు జేఏసీ రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు బొజ్జ కనకయ్య కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్లు శంకరయ్య హన్మాండ్లు శంకర్ లక్ష్మినారాయణ రమేష్ చారి రాజేశం గౌడ్ నారాయణ బోయినపల్లి మండల అధ్యక్షులు లక్ష్మిరాజ్యం ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు కిషన్ గౌడ్ చందుర్తి మండల అధ్యక్షుడు లక్ష్మిరాజ్యం గంభీరావుపేట మండల అధ్యక్షుడు రాజయ్య వీర్నపల్లి మండల అధ్యక్షులు ముత్యం గౌడ్ పురుషుల కోలాట ఆర్గనైజర్ మర్రి మల్లేశం హైదర్ కళాబృందం కల్లెడ నర్సయ్య ముకుందం మహిళా కోలాట అధ్యక్షులు స్వప్న గౌతమి ప్రమీల కొండూరు లక్ష్మి రుక్మిణి పందిరి విజయ గౌతమి లత పెద్ద లక్ష్మి రేణుక లావణ్య చిన్న కుంటవ్వ కోలాట బృంద తోట లచ్చయ్య శ్రీ వెంకటేశ్వర భజన కళాబృందం లక్ష్మినారాయణ లక్ష్మారెడ్డి శ్రీ బుగ్గ రాజేశ్వర భజన కళాబృందం బాల్ రెడ్డి లక్ష్మినారాయణ శంకరయ్య మర్రి రెడ్డి మింగని రవి శ్రీనివాస్ దేవయ్య బాబుఆడెపు చందు మామిండ్ల సత్తయ్య మేం వెళ్ళుటకు సహకరించిన కళ సంస్థల న్యాయ సలహాదారుడు తిరుమల గౌడ్ కళా సంస్థల సలహాదారులు జేఏసీ రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు బొజ్జ కనకయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## జర్నలిస్ట్ రైల్వే రాయితీ పాస్‌లు వచ్చేలా రైల్వే మంత్రితో మాట్లాడుతాను




కేంద్ర సమాచార శాఖ మంత్రి ఎల్.మురుగన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
రాజస్థాన్,(మౌంటాబు),

జర్నలిస్ట్ రైల్వే పాస్‌లు వచ్చేలా రైల్వేశాఖ మంత్రితో మాట్లాడుతా అని కేంద్ర సమాచార శాఖ మంత్రి ఎల్.మురుగన్ అన్నారు. శుక్రవారం రాజస్థాన్ లోని మౌంట్ అబులో ఆధ్యాత్మిక సాధికారత పై జరిగిన జాతీయ జర్నలిస్ట్ కాన్ఫరెన్స్ కు హాజరైన కేంద్ర మంత్రిని కామారెడ్డి జిల్లాకు చెందిన సినియర్ జర్నలిస్ట్, తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ)ప్రధాన కార్యదర్శి, ఎన్ యుజె(ఐ)కార్యదర్శి వి.రాజేందర్ నాథ్ కలిసి జర్నలిస్ట్ రైల్వే రాయితీ పాస్ గురించి చెప్పగా మంత్రి పై విధంగా స్పందించారు. మంత్రి కాసేపు మాట్లాడుతూ...ఈ విషయం గురించి తప్పకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రితో మాట్లాడి దేశంలోని జర్నలిస్టులకు రైలు ప్రయాణంలో 50శాతం రాయితీపై మాట్లాడి, మళ్ళీ జర్నలిస్టులకు 50శాతం రైల్వే రాయితీ పాస్ అందేలా తన వంతు కృషి చేస్తా అన్నారు.

## లింగంపేట్ గ్రామాన్ని ఆదర్శవంతంగా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాము





జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

లింగంపేట్ గ్రామాన్ని ఆదర్శవంతంగా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున లింగంపెట్ నాగన్న బావి వద్ద ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లింగంపేట్ లోని నాగన్న బావి వలన పర్యాటక ప్రాంతంగా పరిగణించుకోవచ్చని అన్నారు. భవిష్యత్తు తరాల వారికి నాటి కట్టడాలను చూపించ వచ్చని తెలిపారు. ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి పరచడానికి స్థానిక. మహిళా సంఘాల వారు బాధ్యతగా నిర్వహణ చేయవచ్చని సూచించారు. రెస్టారెంట్, హెూటల్ వంటివి ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పండుగల సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలను కలెక్టర్ పంపిణీ చేసారు. తొలుత మహిళా సమాఖ్య సభ్యులు తయారు చేసిన పిండి వంటలను కలెక్టర్ పరిశీలించి రుచి చూశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పరిషత్ సి.ఈ. ఒ. చందర్ నాయక్, మండల అధికారులు,విద్యార్థులు,ఉపాధ్యాయులు, గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మా రెడ్డి రజిత వెంకటరామిరెడ్డి



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన మా రెడ్డి రజిత వెంకట్రామిరెడ్డి, ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ మోహన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా, కుడుముల సత్యనారాయణ, పలువురు నాయకులు కూడా పాల్గొనడం జరిగింది.



## పోగొట్టుకున్న మొబైల్ ఫోను ట్రేసింగ్ చేసి బాధితునికి అందజేసిన ఎస్సై బొజ్జ

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఎల్లారెడ్డి పట్టణం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ బొజ్జ మహేష్ ఈనెల పదో తారీఖున ఎల్లారెడ్డిలో ఫోన్ పొగొట్టుకోవడం జరిగింది. ట్రేసింగ్ చేసి ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ బాధితునికి అందజేయడం జరిగింది.

## రాగూర్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్కు ఘనంగా సన్మానం



నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్:

మార్కెట్ కమిటీ డైరెక్టర్ తెలుగు నగేష్ సవితను నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ రాగూర్ మరియు మన్నెవెంకట్ మన్నెయాదగిరి మన్నె మల్లేశం మేకల నరసింహులు మైనార్టీ అధ్యక్షులు షకీల్ నాగిరెడ్డిపేట్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది.

## సిఎంఆర్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నిజామాబాద్ నగరంలో సిఎంఆర్ షాపింగ్ మాల్ ను నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దాన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. ఈ షాపింగ్ మాల్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా తెలుగు సినీ నటుడు రామ్ సినీనటి పాయల్ రాజ్ పుత్ లు హాజరయ్యారు. షాప్ యజమాని వెంకటరమణ తన వ్యాపార సామ్రాజ్య విస్తరణలో భాగంగా నిజామాబాద్ పట్టణంలో 35 బ్రాంచ్ ని ప్రారంభించినట్లు తెలిపారు. హీరో రామ్ హీరోయిన్ రాజ్ లను చూడడానికి అభిమానులు భారీగా తరలివచ్చారు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ నిజామాబాద్ వంటి అభివృద్ధి చెందిన నగరంలో ఇలాంటి షాపింగ్ మాల్ నగరవాసులకే కాదు జిల్లా నలుమూలల ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాలు సరసమైన ధరలు లభిస్తాయని గ్రామీణ ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.